విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
99492 22450
ప్రభాత సూర్య
www.suryaa.news

ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
7-2-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 157

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుస్తాం

పన్నుల్లో ప్రజలకు వెసలుబాటు కల్పిస్తాం

కోతులు, కుక్కల బెడదను నివారిస్తాం

మేనిఫెస్టో విడుదల చేసిన బిజెపి అధ్యక్షుడు రామ్

మిగతా 2లో

## వైభవంగా గద్దర్ ఫిలిం అవార్డుల ఫంక్షన్

న భూతో న భవిష్యత్తు అన్నట్టు నిర్వహిస్తాం

గద్దర్ ఆలోచనలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుంది

ప్రపంచ ఫిల్మ్ ఇండస్ట్రీ హబ్ గా హైదరాబాద్

సినిమా స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన భట్టి




**హైదరాబాద్, ప్రభాత సూర్య :** వచ్చే ఉగాది రోజున గద్దర్ ఫిలిం అవార్డుల ఫంక్షన్ కార్యక్రమాన్ని న భూతో న భవిష్యత్తు అన్న విధంగా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ నిర్వహించాలని ప్రపంచ ఫిలిం ఇండస్ట్రీ మొత్తం హైదరాబాద్ వైపు తిరిగి చూసేలా ఆ కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా అందిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం సాయంత్రం ప్రసాద్ లాబ్స్ లో గద్దర్ ఫిలిం అవార్డుల సందర్భంగా

మిగతా 2లో



## ఫిరాయింపుల వ్యవహారంపై స్పీకర్ విచారణ

పటిషన్లపై తాజాగా సుప్రీం మరోమారు విచారణ

మూడు వారాల్లో ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశం



## రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో పడకండి

కార్యకర్తలకు కెటిఆర్ పిలుపు

హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పార్టీ వర్కింగ్

మిగతా 2లో



## మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీ

ముహూర్తం కోసం ఎదురుచూస్తున్న

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

మిగతా 2లో

## పజలే మిమ్ములను వద్దనుకున్నారు

ఇప్పుడు న్యాయవేదికను ప్రచారానికి వాడుకుంటారా

ప్రశాంత్ కిశోర్‌కు చీఫ్ జస్టిస్ చురకలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి6(ఆర్ఎన్ఎ): ప్రశాంత్ కిశోర్ కు చెందిన జన్ సురాజ్ పార్టీకి

# కెసిఆర్‌కు దత్తపుత్రుడిగా మారిన కిషన్ రెడ్డి



అందుకే కెసిఆర్, కెటిఆర్‌లను కాపడుతున్నాడు

కాళేశ్వరంపై సిబిఐ విచారణకు ఆదేశించినా పట్టించుకోని కేంద్రం

ధర్మపురి అర్విందతో జిల్లాకు ఒరిగింది శూన్యం

బిజెపి, బిఆర్ఎస్‌లను నమ్ముకుంటే నట్టేట ముంచుతారు

మున్సిపల్ ఎన్నకల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే అభివృద్ది సాధ్యం

నిజామాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి



**నిజామాబాద్, ప్రభాత సూర్య:** నిజామాబాద్ రైతుల పోరాటం దేశానికే ఆదర్శమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లోని వ్యవసాయం తెలంగాణకే కాదు, దేశానికే ఆదర్శమన్నారు. నిజామాబాద్ జిల్లాలోని ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు అదనపు నిధులు ఇవ్వడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. నిజామాబాద్ జిల్లా బర్దిపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ సూచనలతో

మిగతా 2లో

## జిన్నారంను మున్సిపాలిటీ చేసి భారం మోపిన కాంగ్రెస్

పన్నుల భారం మోపినోళ్లకు ఓటేద్దామా చెప్పండి

కాంగ్రెస్‌ను ఓడిస్తేనే బతుకుల బాగుపడతాయి

మున్సిపల్ ప్రచారంలో నిలదీసిన హరీష్ రావు

**సంగారెడ్డి, ప్రభాత సూర్య :** కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే జిన్నారంను మున్సిపాలిటీ చేసి మీ మీద పన్నుల భారం మోపిందని, ఇప్పుడు ఎవరికి ఓటేద్దాం..? అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీష్‌రావు ఓటర్లను ప్రశ్నించారు. మనల్ని మంచిగా చూసుకున్న వాళ్ళకు, మన భారాన్ని తగ్గించే వాళ్ళకే ఓటేద్దామని అన్నారు. హరీష్‌రావు



## అండర్ 19 ప్రపంచకప్ ఛాంపియన్ భారత్

ఫైనల్లో భారత్ చేతిలో ఇంగ్లండ్ చిత్తు!

100 పరుగుల తేడాతో గెలుపొందిన టీమిండియా

411 పరుగులతో భారత జట్టు ఆల్‌టైమ్ రికార్డు



మిగతా 2,8లో

## హైదరాబాదు నగర అభివృద్ధికి రెండేళ్లలో 20వేల కోట్లు

మహానగరం ప్రపంచంలో మేటి నగరాలతో పోటీ పడుతుంది

27 మునిసిపాలిటీల విలీనం చారిత్రాత్మక నిర్ణయం

ప్రాపర్టీ ఎగ్జిబిషన్ షో లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

# హైదరాబాదు నగర అభివృద్ధికి రెండేళ్లలో 20వేల కోట్లు

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** హైదరాబాదు నగరాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాల వ్యవధిలోనే 20వేల కోట్లు కేటాయించాం, ఇందులో అనేక పనులు పూర్తికాగా మరికొన్ని పనులు ప్రగతిలో ఉన్నాయని, ఈ తరహాలో హైదరాబాదు నగర అభివృద్ధికి నిధులు కేటాయించడం రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ జరగలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. శుక్రవారం హైటెక్స్ లో క్రెడాయ్ ప్రాపర్టీ ఎగ్జిబిషన్ షో సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. జిహెచ్ఎంసి పరిధిలో 1950.52 కోట్లు, మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు పరిధిలో 12,500 కోట్లు, నగర పరిధిలో 4,3365 కోట్ల రూపాయలు కేటాయించినట్లు తెలిపారు. హైదరాబాదు నగరం పెట్టుబడులు, ప్రతిభ, జీవన ప్రమాణాల్లో నాణ్యత విషయంలో దేశంలోని నగరాలతోనే మాత్రమే కాదు ప్రపంచంలోని అగ్ర నగరాలతో హైదరాబాద్ మహానగరం పోటీ పడుతుందని డిప్యూటీ సీఎం వివరించారు. హైదరాబాద్ మహానగరం చుట్టుపక్కల ఉన్న 27 పట్టణ స్థానిక సంస్థలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయడం ఓ చారిత్రాత్మక నిర్ణయమని డిప్యూటీ సీఎం అభివర్ణించారు. ఈ గొప్ప నిర్ణయం ద్వారా నగరంలోని పౌరులకు ఒకే విధమైన పౌర సేవలు, సమగ్ర ప్రణాళిక, ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఒకే అభివృద్ధి దృక్పథం



సాధ్యం అయ్యాయి అన్నారు. ఈ రోజు హైదరాబాద్ దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న, పెట్టుబడులకు అనుకూలమైన నగరాలలో ఒకటిగా నిలుస్తోంది. ఇది యాదృచ్ఛికంగా జరిగినది కాదు. దశాబ్దాల పాటు సాగిన సంస్థాగత నిర్మాణం, ప్రజాస్వామ్య పాలన, మరియు సమగ్ర అభివృద్ధిపై ప్రజా ప్రభుత్వం నిబద్ధత ఫలితమే ఇది అన్నారు. ఈ రోజు మన అభివృద్ధి గతంలోని దూరదృష్టి గల నాయకత్వం వేసిన బలమైన పునాదులపై నిలబడి ఉంది, ప్రస్తుత ప్రభుత్వం పారదర్శకత, బాధ్యతాయుత పాలన, ప్రజాకేంద్రిత పాలనపై పెట్టిన దృష్టి ఈ పునాదులను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. నగరాభివృద్ధి అనేది న్యాయమైనది, సమతుల్యమైనది, అందరికీ అందుబాటులో ఉండాలనే మా నమ్మకాన్ని మున్సిపాలిటీల విలీనం ప్రతిబింబిస్తుంది అన్నారు.

÷-రజలు ఎక్కడ నివసిస్తున్నారనే అంశంతో సంబంధం లేకుండా ఈ రోజు హైదరాబాద్‌ను విడివిడిగా ఉన్న సంపన్న ప్రాంతాల సమాహారంగా కాదు, ఒకటిగా అనుసంధానమైన, సమగ్రంగా అభివృద్ధి చెందుతున్న మహానగరంగా తీర్చిదిద్దుతున్నాం అని వివరించారు. హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రోగ్రాం కింద, 7,032 కోట్లకు పైగా పెట్టుబడితో 45 ప్రధాన ఫ్లై ఓవర్లు, అండర్‌పాసులు మరియు 10 రోడ్డు విస్తరణ ప్రాజెక్టులను అమలు చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం వివరించారు. అభివృద్ధి నగరమంతటా సమతుల్యంగా సాగుతోంది అన్నారు. హైదరాబాద్‌లో కేబీఆర్ పార్క్ పరిసరాల్లోని ప్రాజెక్టులు ట్రాఫిక్ రద్దీని రూ. 1090 కోట్లు వెచ్చించి నియంత్రణ పనులు చేపడుతున్నామని తెలిపారు. పడమటి కారిడార్‌లో ఎఎ÷ మరియు ఖాజాగూడ వద్ద రూ.837 కోట్లతో మల్టీలెవల్ నాలెడ్జ్ ఎకానమికి తోడ్పడుతున్నాయి, మరో 70 కోట్లతో వెస్టర్న్ సిటీలో ప్రధాన రోడ్ల విస్తరణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఉత్తర భాగంలో ఆర్మీ ఆర్డినెన్స్ సెంటర్ సమీపంలోని ప్రత్యామ్నాయ రహదారి నెట్‌వర్క్‌లు ఏళ్లనాటి ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు రూ.960 కోట్లతో పనులు చేపట్టినట్టు వివరించారు.

## జిన్నారంను మున్సిపాలిటీ చేసి భారం మోపిన కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

పటాన్‌చెరువు నియోజకవర్గంలోని జిన్నారం మున్సిపాలిటీలో శుక్రవారం పర్యటించారు. జిన్నారం గ్రామం వాకిటి వద్ద స్థానికులతో ముచ్చటించిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్న తీరును ఎండగట్టారు. తాము అధికారంలో ఉన్నప్పుడు జిన్నారం గ్రామం గ్రామపంచాయతీగానే ఉండాలని కోరుకున్నామని, మున్సిపాలిటీ అయితే ప్రజల మీద పన్నుల భారం పడుతుందని ఆపామని చెప్పారు. కానీ కేసీఆర్ రూ.200 ఉన్న పెన్షన్‌ను రూ.2000 చేస్తానని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే ఆ హామీని నెరవేర్చారని చెప్పారు. రేవంత్ రెడ్డి రూ.4000 ఇస్తానని చెప్పి రెండేళ్లు గడిచినా ఇవ్వడం లేదని విమర్శించారు. ఏపీలో చంద్రబాబు రూ.4000 ఇస్తానని చెప్పి ఇస్తున్నాడు కదా? మరి ఇక్కడ రేవంత్ రెడ్డికి ఎందుకు చేతులు రావడం లేదు..? అని ప్రశ్నించారు. మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2500 ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మోసం చేశాడని హరీష్‌రావు విమర్శించారు. ఈ 24 నెలల్లో ఒక్కో మహిళకు ప్రభుత్వం రూ.60,000 చొప్పున బాకీ పడిందని అన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు బతుకమ్మకు ప్రతి మహిళకు చీర ఇచ్చేదని, రేవంత్ రెడ్డి వచ్చాక చీర లేదు, గాజులు లేవని చెప్పారు. ఏదో గ్రూపులో ఉన్న కొద్దిమందికి ఇచ్చి చేతులు దులుపుకున్నాడని అన్నారు. ఫ్రీ బస్సు అని చెప్పి మగవాళ్లకు టికెట్ రేట్ డబుల్ చేశాడని తెలిపారు. ఆడోళ్ళకు సీటు దొరక్క తిప్పలు పడుతున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి వచ్చాక 5 పంటలు వస్తే.. రెండింటికి ఇచ్చి మూడింటికి రైతుబంధు ఎగ్గొట్టాడని విమర్శించారు. నాటేసిన వాళ్లకే రైతుబంధు ఇస్తా, శాటిలైట్‌లో చూసి ఇస్తా అని కొత్త నిబంధనలు పెట్టి రైతులను గోస పెడుతున్నాడని రేవంత్‌రెడ్డిపై హరీష్‌రావు మండిపడ్డారు. దేవుడి మీద ఒట్టు వేసి రుణమాఫీ చేస్తానని చెప్పి మాట తప్పిన పాపాత్ముడు రేవంత్ రెడ్డి అని విమర్శించారు. ఏ ఊర్లో చూసినా సగం మందికి కూడా రుణమాఫీ కాలేదన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో మీరు కారు గుర్తుకు ఓటు గుద్దితే.. రేవంత్ రెడ్డికి గూబ గుయ్యిమనాలె అని పిలుపునిచ్చారు. అప్పుడే భయపడి హామీలైనా అమలు చేస్తాడని అన్నారు. ఓటుకు 5 వేలు ఇస్తామంటారని, అవి తీసుకొని మోసపోవద్దని హెచ్చరించారు. మహిళలకు రావాల్సిన రూ.60,000, అవ్వ తాతలకు రూ.4000 పెన్షన్ రావాలంటే బీఆర్ఎస్ గెలవాలని అన్నారు. అవ్వతాతలు పెన్షన్ అడిగితే లాగుల తొండలు ఇడిసిపెడతా అంటాడని, మహిళలు హామీల గురించి అడిగితే మెడలో పేగులు వేసుకుంటా అంటాడని, తులం బంగారం ఏదని అడిగితే గుడ్లు పీకి గోటీలు ఆడుతా అంటాడని హరీష్‌రావు సీఎంను విమర్శించారు. ప్రశ్నిస్తే కళ్లు నెత్తికెక్కి మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పి సీఎం అహంకారాన్ని దించాలని పిలుపునిచ్చారు. రెండేళ్లు ఓపిక పట్టాలని, వచ్చేది మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వమేనని అన్నారు.

## కెసిఆర్‌కు దత్తపుత్రుడిగా మారిన కిషన్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఈ జిల్లాలో అభివృద్ధి పనులు చేస్తున్నాం. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయబోతున్నాం. మన వాళ్లు కార్పొరేటర్లుగా ఉంటే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. నేను అందరివాడిని. నాకు కులం, మతం లేదు. ఈ జిల్లా గొప్ప నాయకులను అందించింది. మున్సిపల్ ఎన్నికల్లో విలక్షణమైన తీర్పు ఇవ్వాలి. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిజామాబాద్ మురికి కూపంగా మారిందని మండిపడ్డారు. ధర్మపురి అర్వింద్‌ను ఎంపీగా రెండుసార్లు గెలిపించినా.. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ఈ ప్రాంతానికి ఏమీ చేయలేదు. మోదీ మూడు సార్లు ప్రధానమంత్రి అయినా.. నిజామాబాద్ స్మార్ట్ సిటీ కాలేదు. మోదీ దగ్గర ఎంపీ అర్వింద్‌కు పరపతి ఉంటే నిజామాబాద్‌ను ఎందుకు స్మార్ట్ సిటీగా ప్రకటించలేదని ప్రశ్నించారు. కాళేశ్వరంలో ప్రాజెక్టులో అవినీతి జరిగిందని భాజపా చెప్పింది. ఆ కేసును సీబీఐకి అప్పగించాం ఏమైంది? కేసీఆర్, కేటీఆర్‌ను ఎప్పుడు అరెస్టు చేస్తారని భాజపాని అడుగుతున్నానని మరోమారు ప్రశ్నించారు. కెసీఆర్, కేటీఆర్‌ను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కాపాడుతున్నారు. కిషన్‌రెడ్డి.. కల్వకుంట్ల కిషన్‌రావుగా మారారని సీఎం విమర్శించారు. దత్తపుత్రుడు కిషన్ రెడ్డి, దొంగ పుత్రుడు కేటీఆర్ కలిసి కేసీఆర్ ను కాపాడుతున్నారుని ఆరోపించారు. కాళేశ్వరం కేసు సీబీఐ కి ఇస్తే 48 గంటల్లో కేసీఆర్ ను జైల్లో పెడతా మన్న కిషన్ రెడ్డి.. కాళేశ్వరం కేసును బీజేపీ ఎందుకు ముందుకు సాగనీయడం లేదు.. సీబీఐ విచారణ చేయాలని కోరినా ఇప్పుడు ఎందుకు చేయటం లేదని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దొందు దొందే ..నిజామాబాద్ జిల్లాలో బీజేపీ, బీఆర్ఎస్ లను గెలిపిస్తే అభివృద్ధి జరగదని అన్నారు. బీజేపీనుంచి ఇద్దరు కేంద్ర మంత్రులన్నా.. నిధులు తెచ్చింది నిల్ అన్నారు. జిల్లా అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ పనిచేస్తోందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు గెలవాలంటే కాంగ్రెస్ ను గెలిపించుకోవాలన్నారు. అభివృద్దే లక్ష్యంగా నిజామాబాద్ జిల్లాలో అనేక సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశాం.. ఒక కార్పొరేషన్, ఏడు మున్సిపాలిటీలలోవెయ్యి కోట్లతో అభివృద్ది పనులు చేస్తున్నామన్నారు సీఎం రేంత్ రెడ్డి.రూ.600కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌నిర్మిస్తున్నామన్నారు.

## వైభవంగా గద్దర్ ఫిలిం అవార్డుల ఫంక్షన్

సినిమాల స్క్రీనింగ్ పక్రియ కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక మార్పు కోసం కలలను ఉపయోగించి, ప్రజల కోసం తన జీవితాన్ని ధారపోసిన మహానుభావుడు గద్దర్ అని ఆయన సేవలను డిప్యూటీ సీఎం కొనియాడారు. అందుకే ప్రజా ప్రభుత్వం ఆయన పేరిట సినిమా అవార్డులను ప్రారంభించింది ఇది రెండవ సంవత్సరం అని వివరించారు. వచ్చే ఉగాది పర్వదినం రోజు ఘనంగా గద్దర్ ఫిలిం అవార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ద్దర్ చివరి రోజుల్లో వారితో తాను ఎక్కువ కాలం గడిపానని, వారి స్టూడియోలో అనేక ప్రయోగాత్మక పాటలు పాడారని, చివరి రోజుల్లో గద్దర్ రికార్డింగ్ స్టూడియోలో ఎక్కువ రోజులు గడిపారని డిప్యూటీ సీఎం గుర్తు చేసుకున్నారు. తెలుగు సినీ పరిశ్రమలోని అన్ని విభాగాలకు అవార్డులను ఇవ్వబోతున్నట్లు తెలిపారు. హైదరాబాద్ కేవలం తెలుగు ఇండస్ట్రీకే కాదు భారతదేశంలోని వివిధ భాషలకు హైదరాబాద్ కేంద్రంగా మారాలని ప్రజా ప్రభుత్వం గొప్ప సంకల్పంతో పనిచేస్తుందని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో ఉండే వాతావరణ పరిస్థితులు, నిపుణులు, శాంతి భద్రతలు దేశంలోని మరే ఇతర నగరాల్లో లేవని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో ఉన్న సానుకూల వాతావరణాన్ని ఉపయోగించుకొని హైదరాబాదును ప్రపంచ సినీ కేంద్రంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక బ్లూ ప్రింట్ తయారు చేసుకుని ముందుకు పోతుందని తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుస్తాం

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** తెలంగాణలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో భాజపా విజయం సాధిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. భాజపా విజయం సాధిస్తే పెండింగ్‌లో ఉన్న పన్నుల్లో వెసులుబాటు కల్పిస్తామని, మోడ్రన్ మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఫైనాన్స్ కమిషన్ ఇచ్చే నిధులను పారదర్శకంగా ఖర్చు చేస్తామన్నారు. అవినీతి రహిత మున్సిపాలిటీలే తమ లక్ష్యమని.. అవినీతికి పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు. కబ్జాలపై ఉక్కు పాదం మోపడంతో పాటు యువతకు వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో వీలైనన్ని ఎక్కువ స్థానాలు గెలుచుకోవడమే లక్ష్యంగా కమలం పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు రాంచందర్ రావు మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను అధికారికంగా విడుదల చేశారు.ప్రధాన అంశాల్లో కోతులు, కుక్కల బెడద నివారణను చేర్చారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. మున్సిపల్ ఎన్నికల రాష్ట్ర సహ ఇన్‌ఛార్జిలు అశోక్ పర్ణామి, రేఖాశర్మతో కలిసి వికసిత తెలంగాణ.. భాజపా సంకల్ప పత్రం పేరుతో మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను రామచందర్ రావు విడుదల చేశారు.కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు భాజపాను చూసి భయపడుతున్నాయని అని రామచందర్ రావు అన్నారు. కేంద్రం.. తెలంగాణకు ఏం ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని మండిపడ్డారు. కేంద్రం రాష్ట్రానికి ఏం ఇచ్చిందో.. జిల్లాల వారీగా చెబుతామని, రేవంత్ రెడ్డి జిల్లాలకు ఏం ఇచ్చారో చెప్పగలరా అని సవాల్ విసిరారు. పోలీసులు భాజపా కార్యకర్తలపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగుండం, మంచిర్యాలలో పార్టీ కార్యకర్తలపై కాంగ్రెస్ దాడులు చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ పోలీసులను కార్యకర్తల్లా ఉపయోగించుకుంటుందని దుయ్యబట్టారు. పోలీసులు బీజేపీ కార్యకర్తలపై దాడులు చేస్తే మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కేంద్రంలో భాజపా సర్కార్ ఉన్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు. పన్నుల పెంపు లేదు, వారం రోజుల్లో ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు, బస్తీ దవాఖానలు, స్మార్ట్ సిటీలుగా అభివృద్ధి, క్లీన్ సిటీ, గ్రీన్ టౌన్. 100 శాతం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ , దేవాలయాల రక్షణ, మహిళల రక్షణ. మున్సిపాలిటీల్లో దోమలు, పందులు, కుక్కలు, కోతుల బెడద నివారణ. సమ్మిళిత, సుస్థిర అభివృద్ధి కోసం బీజేపీ మేనిఫెస్టో అంటూ రూపకల్పన తొలిసారి తెలంగాణలో అన్ని మున్సిపల్ వార్డుల్లో పోటీ చేస్తున్న బీజేపీ మెజారిటీ స్థానాల్లో కాషాయ జెండా ఎగురవేయాలని పార్టీ పట్టుదలతో ఉంది.

## రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో పడకండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల వేళ తమ ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి కేసీఆర్‌పై, ఆయన వ్యక్తిత్వం మీద రేవంత్ రెడ్డి విషం చిమ్ముతున్నాడని మండిపడ్డారు. ఇది కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదు.. తెలంగాణ పోరాట చరిత్ర మీద జరుగుతున్న దాడి అని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల వేళ రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో పడకండి అని తెలంగాణ ప్రజలకు పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చర్చ జరగాల్సింది మన వార్డుల్లో మౌలిక వసతుల మీద, రోడ్ల మీద, డ్రైనేజీల మీద, ఇంటింటికీ అందాల్సిన పథకాల మీద అని తెలిపారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. పద్నాలుగేళ్ల సుదీర్ఘ పోరాటంతో, ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించి మన స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన నాయకుడు కేసీఆర్. ఒక తండ్రిలా ఈ రాష్ట్రాన్ని అక్కున చేర్చుకుని, పడావు పడ్డ తెలంగాణను ప్రగతి బాటలో నడిపించిన మహోన్నత శిల్పి కేసీఆర్. కానీ, నేడు అధికారం చేతిలో ఉందనే అహంకారంతో, తన వైఫల్యాలను, తన ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ మీద, ఆయన వ్యక్తిత్వం మీద విషం చిమ్ముతున్నాడు. ఇది కేవలం ఒక వ్యక్తి మీద దాడి కాదు.. తెలంగాణ పోరాట చరిత్ర మీద జరుగుతున్న దాడి అన్నారు. రేవంత్ రెడ్డి 'తిట్ల ట్రాప్'లో పడకండి! మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చర్చ జరగాల్సింది మన వార్డుల్లో మౌలిక వసతుల మీద, రోడ్ల మీద, డ్రైనేజీల మీద, ఇంటింటికీ అందాల్సిన పథకాల మీద. కానీ రేవంత్ రెడ్డి తెలివిగా తన బూతు పురాణంతో అసలు చర్చను పక్కదోవ పట్టిస్తున్నాడు. ఈ విషపు వలలో మనం పడకూడదు. మన చర్చ, మన నిలదీత కేవలం ప్రజల కన్నీటి మీదనే ఉండాలి.ఒక్కటంటే ఒక్కటి కూడా పూర్తిగా అమలు కాని ఆరు గ్యారంటీల గురించి నిలదీయండి. ఆ నమ్మకద్రోహం మీద యుద్ధంలా చర్చను మార్చండి అంటూ పిలుపునిచ్చారు. మన దృష్టిని ప్రజల సమస్యల మీదనే ఉంచుదాం.. మనకు ప్రాణసమానమైన తెలంగాణను ప్రజాస్వామ్యాన్ని కంటికి రెప్పలా కాపాడుకుందాం అని కెటిఆర్ అన్నారు.

## పజలే మిమ్మలను వద్దనుకున్నారు

(మొదటి పేజీ తరువాయి)

సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. గతేడాది బిహార్‌లో జరిగిన ఎన్నికల ఫలితాన్ని సవాల్ చేస్తూ ఆ పార్టీ వేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ సందర్భంగా ప్రజలే మీ పార్టీని వద్దనుకున్నారంటూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చురకలంటించారు. ఇప్పుడు ఈ న్యాయవేదికను ప్రచారానికి వాడుకుంటున్నారా అని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో 238 స్థానాల్లో పోటీకి దిగిన ప్రశాంత్ కిశోర్ పార్టీ.. ఒక్క సీటు కూడా దక్కించుకోలేకపోయింది. ఇందులో ఎన్డీయే కూటమి ఘన విజయాన్ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే, గెలిచిన కూటమి సభ్యులు ఎన్నికల్లో ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి.. ఒక్కో మహిళకు రూ.10వేలు పంపిణీ చేశారని జన్ సురాజ్ పార్టీ పిటిషన్‌లో ఆరోపించింది. ఈ క్రమంలో కూటమి గెలుపు చెల్లదని ప్రకటించాలని ఆ పార్టీ కోరింది. అయితే జస్టిస్ సూర్యకాంత్ (అరతి၊÷బి ఏబీబబితిఇ၊ ÷ాబీసాజీ ఐజీనిబి) నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించేందుకు నిరాకరించింది. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. 'మేము ఇలాంటి నోటీసులు జారీ చేయలేం. ఎన్నికల్లో ఓడిపోయారు కాబట్టి.. మొత్తం ఫలితాన్ని పక్కన పెట్టాలని మీరు కోరుతున్నారు. ఇలాంటి అంశాలపై రాజకీయ పార్టీలు కాకుండా.. సామాన్యులు కోర్టుకు రావడాన్ని మేం స్వాగతిస్తాం. ఒకవేళ.. మీ పార్టీ అధికారంలోకి వచ్చినా మీరూ అదే చేస్తారు' అని వ్యాఖ్యానించారు. ఇంకా ఏమైనా ఫిర్యాదులు ఉంటే బిహార్ హైకోర్టును ఆశ్రయించాలని ధర్మాసనం సూచించింది.

## మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీ

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** మరో మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీని ప్రకటించనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వెల్లడించారు. తన రాజకీయ భవిష్యత్తుకు సంబంధించిన కీలక నిర్ణయాన్ని సరైన సమయంలో తీసుకుంటానని చెప్పారు. తనకు సెంటిమెంట్ ఎక్కువన్న ఆమె.. మంచి మూహూర్తం కోసం ఎదురు చూస్తున్నానని తెలిపారు. కొంత కాలం గడిచిన తర్వాత తన బలం ఏంటో అందరికీ అర్థమవుతుందని కవిత వ్యాఖ్యానించారు. ప్రజలే తనను నాయకురాలిగా తీర్చిదిద్దాలని, వారి మద్దతే తనకు అసలైన బలమని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌తో తనకు ఒరిగిందేమీ లేదని స్పష్టం చేసిన కవిత.. భవిష్యత్తులో తన రాజకీయ ప్రయాణం పూర్తిగా ప్రజల మద్దతుపైనే ఆధారపడి ఉంటుందన్నారు.ఈ క్రమంలోనే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు ఎందుకు ప్రచారం చేయడం లేదని కవిత ప్రశ్నించారు. జాగృతి సంస్థ పోటీ చేస్తున్న ప్రాంతాల్లో హరీశ్ రావు ఎందుకు తిరుగుతున్నారని నిలదీశారు. అలాగే కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గానికే ఎందుకు పరిమితమయ్యారని ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు. తనపై విమర్శలు చేస్తున్న వారిపై కవిత ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'గుంటనక్క, గూఢచారి' వంటి పేర్లు వారికి నప్పుతాయి కాబట్టే అలా పిలుస్తున్నాన న్నారు. రాజకీయాల్లో విమర్శలు సహజమేనని, కానీ వ్యక్తిగత ఆరోపణలు చేస్తే తాను కూడా మౌనంగా ఉండబోనని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో తన రాజకీయ వ్యూహం మరింత స్పష్టంగా ఉంటుందని, కొత్త పార్టీ ప్రకటనతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చ మొదలవుతుందని కవిత చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇదిలావుంటే ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై జాగృతి అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

## ఫిరాయింపుల వ్యవహారంపై స్పీకర్ విచారణ

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణను సుప్రీంకోర్టు మూడు వారాల పాటు వాయిదా వేసింది. న్యాయస్థానంలో తాజాగా జరిగిన విచారణలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌లతో కూడిన ధర్మాసనం.. బీఆర్ఎస్, బీజేపీ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వద్ద విచారణ ప్రస్తుతం కొనసాగుతోందని కోర్టుకు స్పష్టం చేశారు. ఈ పక్రియ పూర్తి చేయడానికి మరో మూడు వారాల సమయం కావాలని ఆయన కోరారు.అసెంబ్లీ స్పీకర్‌కు ఇప్పటికే తగినంత సమయం ఇచ్చామని గతంలోనే గుర్తు చేసిన ధర్మాసనం, ఈసారి స్పీకర్ నిర్ణయం పాజిటివ్‌గా ఉండాలని స్పష్టం చేసింది. సింఘ్వీ విన్నపాన్ని మన్నిస్తూ, తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. ఆ సమయానికి స్పీకర్ తీసుకున్న నిర్ణయాల పూర్తి సమాచారాన్ని సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## కోరల్ హాస్పిటల్ వారి సహకారంతో,తుర్కపల్లి,జిల్లా పరిషత్ హైస్కూల్‌లో

# నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరం!



**తుర్కపల్లి ఫిబ్రవరి 06 ప్రభాత సూర్య:** తుర్కపల్లి మండలంలోని, జిల్లా పరిషత్ హైస్కూల్ లో చదువుతున్న విద్యార్థులకు కోరల్ హాస్పిటల్ వారి సహకారంతో,ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన,సుశ్రుత గ్రామీణ వైద్య నిపుణులు,నేటిదినపత్రిక సూర్య, యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ అంబటి చెన్నకిష్టయ్య, ఉచితంగా డెంటల్ చెకప్ (క్యాంపు)నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశీలిస్తూ,డెంటిస్ట్ డాక్టర్ అంబటి సునిత (బి.డి.ఎస్.ఎండీఎస్,ఓరల్ మెడిసిన్ & మాక్సిల్లో ఫేషియల్ రేడియాలజీ )పరిశీలిస్తూ,విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ,రోజుకి కనీసం రెండు సార్లు బ్రష్ చెయ్యాలి అని, అలాగే అన్నం తిన్న తర్వాత నోట్లో నీళ్ళు పోసుకొని శుభ్రంగా కడుక్కోవాలి అని సలహా ఇచ్చారు,మనకి పళ్లు చాలా ముఖ్యం అని వాటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని చెప్పారు.ఐస్ క్రీమ్స్,చాక్లెట్స్ లాంటివి తినడం మంచిది కాదని చెప్పారు,నెలకి ఒకసారి బ్రష్ మారుస్తుండాలి అని చెప్పారు.మీకు ఎలాంటి ప్రాబ్లమ్స్ ఉన్నా నేను అందుబాటులో ఉంటానని తక్కువ ఖర్చులో ట్రీట్మెంట్ చేస్తానని చెప్పారు.ఈ కారిక్రమంలో పాల్గొన్న సృశ్రుత గ్రామీణ వైద్య నిపుణులు,మరియు సూర్య దినపత్రిక యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ అంబటి చెన్నకిష్టయ్య,స్కూల్



హెడ్ మాస్టర్ ఆర్.శ్రీనివాస్,ఉపాధ్యాయులు సతీష్,శ్రీనివాసచారి,సుజాత,హరిత,లక్ష్మీ,మాధురి,భిక్షమయ్య,అంబాజీ,భాస్కర్, పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యల పరిష్కారం కోసం పోరాడే నాయకుడు వడ్డేపల్లి యాదగిరిని గెలిపించండి



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 06(ప్రభాత సూర్య):** రైతాంగ గిట్టుబాటు ధర కోసం, మూసి మురికి నీళ్ళకు ప్రత్యామ్నాయంగా గోదావరి జలాల కోసం నిరంతరం సిపిఎం ఆధ్వర్యంలో పోరాడుతున్న సిపిఎం అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరి సుత్తి కొడవల నక్షత్రం గుర్తుపైన మీ అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు. శుక్రవారం భూదాన్ పోచంపల్లి మున్సిపల్ ఎన్నికల్లో నాలుగో వార్డు సిపిఎం అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరి గెలుపును కోరుతూ హస్తినాపూర్ కాలనీ, వినోబా నగర్, ఇందిరా నగర్ కాలనీలలో ఇంటింటికి ప్రచారం నిర్వహించి, కార్నర్ మీటింగులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ ఓట్ల కోసం తప్ప గెలిచిన అనంతరము ప్రజలకు ఇచ్చిన హామీలు గానీ, ప్రజా సమస్యలు పరిష్కరించే పరిస్థితులలో పాలకులు లేరని అన్నారు. నాలుగో వార్డులో తాగునీరు కృష్ణా జలాల కోసం ఇంటింటికి పైపులైన్ వేసి నీళ్లు మాత్రం ఇవ్వలేదని అన్నారు. ఒక్కొక్క కుటుంబం తాగునీరు కోసమే వేలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. 78 సంవత్సరాల భారతావనిలో నేటికీ పేదలు త్రాగునీరుకు కూడా నోచుకోలేదని అన్నారు. 4వ వార్డులో అనేక సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కారం చేయడంలో గత ఐదేళ్లుగా కౌన్సిలర్ గా ఉన్న బిఆర్ఎస్ వారు విఫలమయ్యారని అన్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ హామీలు తప్ప అమలుకు మాత్రం పూనుకోవడం లేదని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పట్టణాల్లో ఉపాధి హామీ, గ్యాస్ సబ్సిడీ, పెన్షన్ల పెంపుదల, ఇండ్ల స్థలాలు లాంటి హామీలు అమీలుగానే మిగిలాయని అన్నారు. 4వ వార్డుతో పాటు పట్టణములోని అన్ని వార్డులలు అభివృద్ధి కావాలంటే ప్రజల పక్షాన పోరాడి, నిలదీసే నాయకుడు అవసరమని అందుకు 4వ వార్డు నుండి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి యాదగిరిని ప్రజలందరూ ఓట్లు వేసి గెలిపించాలని, ఓట్ల కోసం ప్రజలను నోటుతో, మద్యంతో మోసం చేసేవారిని నమ్మకూడదని విజ్ఞప్తి చేశారు. యాదగిరి గెలుపు కోసం రేపు మధ్యాహ్నం 12 గంటలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పాల్గొంటున్నారని ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, బొమ్మలరామారం, తుర్కపల్లి మండల పార్టీల కార్యదర్శులు ర్యాకల శ్రీశైలం, పోతరాజు జహంగీర్, సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, పట్టణ కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య, పోన్నమోని కృష్ణ, బొడిగ రాజన్ బాబు, పోతగల రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# ఏడో వార్డు అభివృద్దే నా లక్ష్యం

### శక్తి వంచన లేకుండా 7వ వార్డును అభివృద్ధి చేస్తా

### ఏడో వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి



చౌటుప్పల్.ఫిబ్రవరి 06. ప్రభాత సూర్య : ఏడవ వార్డు కౌన్సిలర్ గా తనను గెలిపిస్తే తన శక్తి వంచన లేకుండా ఏడవ వార్డును మరింతగా అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని కాసార్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం ఏడవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి ఇంటింటి ప్రచారంను కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. చౌటుప్పల్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఏడవ వార్డు అభ్యర్థి కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి సుందరయ్య కాలనీలో ఇంటింటికి తిరిగి మహిళలకు బొట్టు పెట్టి హసన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... తనను గెలిపిస్తే స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఏడో వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని, అలాగే ఇంటింటికి ప్రతిరోజు కృష్ణ వాటర్ ఇస్తామని తెలిపారు. మురుగునీరు వెళ్ళుటకు అన్ని బజార్లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మిస్తామని అన్నారు. అంతేకాకుండా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను తమ సమస్యలుగా భావించి నాయకురాలుగా కాకుండా మీకు సేవకురాలుగా ఉంటానని అన్నారు.ఈ ప్రచారంలో దుబ్బాక శ్రీనివాస్ రెడ్డి, దుబ్బాక ఆకాష్ రెడ్డి, ఐలయ్య,అశోక్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, జంగారెడ్డి,కాలనీ మహిళలు భారీ ఎత్తున పాల్గొని ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.

# వ్యవసాయని దెబ్బతిసే మోడీ, ట్రంప్ విధానాలను వ్యతిరేకించండి

### జిల్లా వ్యాప్తంగా నిరసన లు చేయండి • ఫిబ్రవరి 12 సమ్మె జయప్రదం చేయండి

### రైతు సంగం జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి జయరాజు



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 06:** అమెరికా ఒత్తిడికి మోడీ సర్కారు లొంగిపోయి దేశ సార్వభౌమాధికారానికి మరణ శాసనం రాస్తూ వాణిజ్య ఒప్పందం చేసుకోవడాన్ని నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో నిరసన కార్యక్రమం చేయాలని రైతు సంగం జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి జయరాజు పిలుపు ఇచ్చారు. నేడు సుందరయ్య భవన్ లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ వ్యవసాయ రంగంపై ఈ ఒప్పందాలు తీవ్ర ప్రభావం చూపబోతున్న నేపథ్యంలో ఈ నిరసనల్లోనూ, 12న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలోనూ రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. అమెరికా వస్తువులపై సుంకాలను ఎత్తేయడం వల్ల మన దేశ మార్కెట్లలోకి విచ్చలవిడిగా వెల్లువెత్తుతాయనీ, ఇది మన వ్యవసాయ, అనుబంధ పరిశ్రమలు, ఇతర పరిశ్రమలపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్న రైతులు, కార్మికుల జీవితాలను నాశనం చేస్తాయని స్పష్టం చేశారు. ఖరీదైన అమెరికా ఇంధనం, బొగ్గు ఇతర ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి చేసిన వాగ్దానాలు భారతీయ వినియోగదారులపై నేరుగా ప్రభావం చూపుతాయని తెలిపారు. ధరల పెరుగుదలకు దారితీసి సామాన్య ప్రజల జీవితాలు మరింత దుర్భర స్థితిలోకి నెట్టబడుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా సైనిక సాంకేతిక పరిజ్ఞానాన్ని బలవంతంగా సేకరించడం దేశీయ ఉత్పత్తిని దెబ్బతీస్తుందనీ, జాతీయ భద్రతకు ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. ఇప్పటిదాకా మనం అనుసరిస్తున్న "వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి"కి ప్రమాదం వాటిల్లుతుందని తెలిపారు. అమెరికా, యూకే, యూరోపియన్ యూనియన్ దేశాలతో జరిగిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను పార్లమెంట్లో చర్చకు పెట్టాలనీ, రాష్ట్రాలతో సమగ్రంగా చర్చించాలని డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక, ప్రజల వ్యతిరేక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు, వాణిజ్య ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో రైతు సంగం జిల్లా అధ్యక్షుడు కే రాజయ్య, సహాయ కార్యదర్శి రమేష్ గౌడ్, నాయకులు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# రజకులను ఎస్సీలో చేర్చాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరిన గోపి రజక

### రేవంత్ సర్కార్ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలి --బస్వరాజు

**సంగారెడ్డి,ఫిబ్రవరి 06( ప్రభాత సూర్య ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక కోరారు. సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ బస్వరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ ఏనుముల రేవంత్ రెడ్డి కోడంగల్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 2016 డిసెంబర్ 26న అసెంబ్లీలో స్పీకర్ మధుసూదనాచారి ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో రజక కులస్తుల సంక్షేమానికి పెద్దపీట వేయాలని అదేవిధంగా ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు కానీ వారే ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు కాబట్టి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరుతున్నాం. కాంగ్రెస్ పార్టీ ఎన్నో త్యాగాలకు పుట్టినిల్లుగా పేరుందని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో బతుకుతున్న రజకుల జీవనవిధానం తెలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే ఎస్సీలో చేర్చే విధంగా కృషి చేయాలని కోరారు.సమావేశానికి మెదక్ జిల్లా అధ్యక్షులు కర్రొల్ల కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ సాయిలు, నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్షులు సిహెచ్ లక్ష్మణ్,బైరందిబ్బ విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాచీన శివాలయ బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 06( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శ్రీ ప్రాచీన శివాలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం ప్రాచీన శివాలయం వద్ద మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని వాల్ పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి దేవాలయ అధ్యక్షులు పాలకూర్ల సతీష్ గౌడ్, గౌరవ అధ్యక్షులు పాలకుర్ల గిరి గౌడ్, వీరమల్ల కేశవులు గుప్తా, పాలకూర్ల యాదయ్య గౌడ్ (సూర్య) ప్రధాన కార్యదర్శి సురపల్లి జోహార్ ఆలయ పూజారి రాజమౌళి, మేకని అంజయ్య, గంగాపురం సాయి గౌడ్, అచ్చిని ప్రవీణ్, ఆర్టిస్ట్ శ్రీను, వెంకటేష్ పాల్గొనడం జరిగింది.

# ఘనంగా ఉప్పల లింగస్వామి జన్మ దిన వేడుకలు



**సంస్థాన్ నారాయణపూర్, ఫిబ్రవరి 06( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఉప్పల లింగస్వామి జన్మదిన వేడుకలు అభిమానులు , కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి సమక్షంలో కేక్ కట్ చేసి , ఆనంతరం పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు . గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులు మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే అభివృద్ధికి ఓటేసినట్టే

## వార్డు కౌన్సిలర్ ప్రతి ఇంట్లో కుటుంబ సభ్యునిగా ఉండాలి

## నా పదవి త్యాగం వల్లే చండూర్ మున్సిపాలిటీ అభివృద్ధి

## చండూరు మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి





**చండూర్, ఫిబ్రవరి 06(ప్రభాత సూర్య):** కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అభివృద్ధికి ఓటు వేసినట్టే అని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు... శుక్రవారం చండూరు మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు... మొదట మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థి కోడి శ్రీనివాసులు తో కలిసి ప్రచారం చేశారు... ఆయా వార్డులో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులని కలుపుకొని గడపగడప ప్రచారంతోపాటు కార్నర్ మీటింగ్లో పాల్గొన్నారు... తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడం వల్లే చండూర్ మున్సిపాలిటీకి అభివృద్ధి నిధులు వచ్చాయని ఆరోజు మంజూరైన చండూరు పట్టణ ప్రధాన రహదారి మధ్యలోనే వదిలేస్తే రెండు సంవత్సరాలలో మళ్లీ నేనే దాన్ని అభివృద్ధి చేశానని గుర్తు చేశారు... దేవుడు మనకు ఇచ్చిన శక్తిలోనే కొంత పేద ప్రజలకు సేవ చేయాలని మా తల్లి ఎప్పుడు చెప్తుండేదని తన మాతృమూర్తిని గుర్తు చేసుకుంటూ... ఆమె చెప్పిన మాటలను స్ఫూర్తిగా తీసుకొని మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరుతో సేవా కార్యక్రమాలు చేస్తూ ఎంతోమంది పేదలకు సహాయం చేస్తున్నానన్నారు... ప్రతి ఒక్కరూ అదే స్ఫూర్తితో సహాయం చేయాలని పిలుపునిచ్చారు... చండూరు మున్సిపాలిటీలో 10 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి తోడ్పడాలని ఓటర్లను కోరారు... కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని కాంగ్రెస్ పార్టీ దళితులను గెలిపిస్తే ప్రభుత్వం నుంచి అధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు... ఉదయం 10 గంటలకు మొదలైన ఎన్నికల ప్రచారం రాత్రి 9 గంటల వరకు కొనసాగింది.



## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఉప్పల లింగస్వామి జన్మదిన వేడుకలు

**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 06( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు –ఉప్పల లింగస్వామి జన్మదిన వేడుకలు చండూరులో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, గునిగంటి రాజు గౌడ్, బద్దుల మురళి యాదవ్, మారగోని శంకర్ గౌడ్,సికిలమెట్ల సాయి, ఈసం శివకుమార్, మహమ్మద్ హర్షద్, బానోతు కిరణ్, సాదక్ ఖురేషి తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా..

### 26 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఎస్ కె షఫీ



**ప్రభాత సూర్య వనపర్తి ప్రతినిధి:** వనపర్తి మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఆయా పార్టీలు తమదైన శైలిలో ప్రచారం చేస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు మొదలుపెట్టారు. మున్సిపాలిటీ పరిధిలోని 26 వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎస్ కె షఫీ గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను గడపగడపకు వెళ్లి వివరిస్తున్నారు. టీచర్స్ కాలనీలో 26వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపిస్తే వనపర్తి మున్సిపాలిటీ మరింత అభివృద్ధి దిశగా దూసుకుపోతుందని ఎస్ కె షఫీ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు

హామీ నెరవేర్చిన సర్పంచ్ కరంటోతు రాము నాయక్

## విరాళంగా ఇచ్చిన భూమిలో సొంత ఖర్చుతో అంజన్న ఆలయ నిర్మాణం పనులు ప్రారంభం



**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 06(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కడపగండి తండా గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి శుక్రవారం అధికారికంగా శ్రీకారం చుట్టారు. ఆలయ నిర్మాణానికి అవసరమైన భూమిని ఏకగ్రీవ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ కరంటోతు రాము నాయక్ స్వయంగా భూమి విరాళంగా ఇవ్వగా అదే స్థలంలో ఆంజనేయస్వామి గుడి నిర్మాణ పనులు ప్రారంభించారు.ఎన్నికల సమయంలో తండా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. భక్తిశ్రద్ధలతో, నాణ్యత ప్రమాణాలతో ఆలయాన్ని నిర్మించి అతి త్వరలోనే తండా ప్రజలకు అంకితం చేస్తామని సర్పంచ్ తెలిపారు.ఈ ఆలయం పూర్తయితే గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత పెరుగుతుందని, భక్తులకు ఇది కేంద్రంగా నిలుస్తుందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. సర్పంచ్ సొంత భూమి, సొంత ఖర్చుతో ఆలయ నిర్మాణం చేపట్టడం నాయకత్వానికి ఆదర్శంగా నిలుస్తోందని తండా ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.



## రాంగ్‌రూట్ డ్రైవింగ్ పై క్రిమినల్ కేసులు....

**మాదాపూర్ ప్రభాత సూర్య :** సైబరాబాద్ కమిషనర్ డాక్టర్ రమేష్, డీసీపీ శేషాద్రిని రెడ్డి ఆదేశాల మేరకు మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాంగ్‌రూట్ డ్రైవింగ్‌పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. వంద ఫీట్ రోడ్, సైబర్ టవర్స్, సీఓడీ, దుర్గం చెరువు, మైండ్ స్పేస్ ప్రాంతాల్లో శ్రీకాంత్ ఆర్ఐ, రాములు ఎస్ఐ, రాంబాబు ఎస్ఐ, టీవీ రావు ఎస్ఐ, రాఘవేందర్ ఆర్ఎస్ఐతో పాటు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొని తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా రాంగ్‌రూట్‌లో ప్రయాణిస్తున్న ఇరవై నాలుగు ద్విచక్ర వాహనాల డ్రైవర్లను గుర్తించి, వారిలో ఐదుగురిపై మాదాపూర్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసులు నమోదు చేశారు. ఇప్పటివరకు చలాన్లకే పరిమితమైన చర్యలను డ్రైవర్లు తేలికగా తీసుకుంటున్నారని, ఇకపై రాంగ్‌రూట్ డ్రైవింగ్‌కు పాల్పడితే తప్పనిసరిగా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కమిషనర్ ఆదేశించినట్లు మాదాపూర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఏ. శ్రీధర్ కుమార్ తెలిపారు.

## గుప్త నిధుల కోసం తవ్వకాలు..



**వేములపల్లి ఫిబ్రవరి 06 ప్రభాత సూర్య న్యూస్:** నల్లగొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు నుంచి భీమారం వెళ్లే దారి మధ్యలో గుప్త నిధుల కోసం గుర్తుతెలియని వ్యక్తులు తవ్వకాలు జరిపిన ఘటన కలకలం రేపుతోంది.ఆమనగల్లు గ్రామానికి చెందిన వ్యవసాయ రైతు పెరుమళ్ళ కృష్ణయ్యకు చెందిన పత్తి చేనులో పురాతన కాలానికి చెందిన బండపై శివుని శిలాఫలకం చెక్కి ఉన్న బండ ఉంది. ఆ బండపై లిపి కూడా ఉండటంతో అది చారిత్రక ప్రాధాన్యం కలిగినదిగా స్థానికులు భావిస్తున్నారు.ఇటీవల రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు గుప్త నిధుల ఆశతో ఆ బండను లేపి తవ్వకాలు చేసినట్లు తెలుస్తోంది. అనంతరం ఆనవాళ్లు బయటపడకుండా మళ్లీ బండను యథాస్థితిలో ఉంచి చుట్టూ మట్టి పోశారని సమాచారం.రైతు కృష్ణయ్య యధావిధిగా తన చేనుకు వెళ్లి పరిశీలించగా బండను లేపిన ఆనవాళ్లు స్పష్టంగా కనిపించడంతో పాటు చుట్టూ పసుపు, కుంకుమ చల్లిన ఆనవాళ్లు దర్శనమిచ్చాయి. దీంతో గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిగాయని రైతు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనపై సంబంధిత అధికారులు స్పందించి విచారణ చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు



## పర్యావరణ పరిరక్షణ ప్రతి గ్రామస్థుడి బాధ్యత": సర్పంచ్ ఎలికట్టి భరత్



**వేములపల్లి ఫిబ్రవరి 06 ప్రభాత సూర్య న్యూస్ :** నల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని లక్ష్మీదేవి గూడెం గ్రామంలో పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా మొక్కల పెంపక కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నర్సరీలో పాలీ బ్యాగుల్లో పెంచిన చిన్న మొక్కలను స్వయంగా నాటి, వాటి సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎలికట్టి భరత్ పాల్గొని నర్సరీలో పెంచిన మొక్కలను నాటి పర్యావరణ ప్రాధాన్యతను వివరించారు. గ్రామాన్ని హరిత గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంటా స్వాతి నరసయ్య, పంచాయతీ కార్య దర్శి కళ్యాణి, ఫీల్డ్ అసిస్టెంట్ అశోక్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హాఫీజ్పేట్ సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించిన కాంగ్రెస్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ మరియు యూత్ కాలనీల్లో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీ వాసులతో ముఖాముఖి మాట్లాడి, రోడ్డు పనుల నాణ్యతను మరియు ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ నివాసితులు పాల్గొన్నారు.

# కార్మికలోకం తెగించి పోరాడాలి...




కార్మికులు, రైతులు, కూలీలు కలిసి తెగించి పోరాటం చెయ్యాలి.

12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి...

వివిధ పరిశ్రమలలో గేటు మీటింగ్లు...

సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు కే రాజయ్య..

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 06:** శుక్రవారం ఐడిఏ పాశమైలారంలోని సీనర్జీ, పార్లే, వ్యాగువాల్స్ తదితర పరిశ్రమలలో ఈనెల12న జరిగే సమ్మె సందర్భంగా గేటు మీటింగ్ లు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు కే రాజయ్య మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పై కార్మికులు ,కూలీలు, రైతులు తెగించి పోరాడుతున్నారని మోడీ ప్రభుత్వం మీద ఉద్యమించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులను బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్ తెచ్చిందని అన్నారు. వాటితో కార్మిక వర్గానికి తీవ్రం నష్టమని అన్నారు. తక్షణమే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కార్మిక సంఘాల పట్ల చులకన చూడడం కార్మిక సంఘాలు అభివృద్ధికి ఆటంకంగా మారాయి అనడం సరికాదని అన్నారు. కార్మికుల కర్షకుల శ్రమ లేనిదే సంపద అభివృద్ధి లేదని అన్నారు. లేబర్ కోడ్స్ తో కార్మికుల హక్కుల మీద తీవ్రమైన దాడి జరుగుతుందని అన్నారు. 29 కార్మిక చట్టాలు ఉన్నప్పుడే వాటిని అమలు చేయకుండా కార్మికులను యాజమాన్యాలు తీవ్రమైన శ్రమదోపిడికి పాల్పడ్డాయని అన్నారు. లేబర్ కోడ్స్ తో మరింత శ్రమ దోపిడిని యాజమాన్యాలు పాల్పడడానికి అవకాశం దొరికిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలు కార్మికులతో పాటు రైతు కూలీ, ఉద్యోగులకు, వ్యతిరేకమైన విధానాలకు పాల్పడుతుందని అన్నారు. లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు పోరాటం ఆగదని అన్నారు. అందులో భాగంగా ఫిబ్రవరి 12 దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జాతీయ కార్మిక సంఘాలు ఉద్యోగ సంఘాలు పిలుపునిచ్చాయని అన్నారు. ఈ గేటు మీటింగ్లలో ఆయా పరిశ్రమ నాయకులు శాంత కుమార్, హరినాథ్, శంకర్, రాజు, అబ్దుల్ ఆఫీ జే , దేవిడి రాజు, శ్రీనివాస్, సంతోష్ కుమార్ గౌడ్, సుధాకర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమాలను అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీని పుర ఎన్నికల్లో గెలిపించండి



పలు వార్డులలో ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ విస్తృత ప్రచారం



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 6:-( ప్రభాత సూర్య ) :** మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికల పుర పోరుకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికల పోరులో భాగంగా కాంగ్రెస్ పార్టీ, అదేవిధంగా బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ 29, 30, 31, 33, 14, 39, 24, 23, వార్డులలో కాంగ్రెస్ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థుల చేయి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శుక్రవారం ర్యాలీలో, ఇంటింటి విస్తృత ప్రచారంలో కోరారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇల్లు, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ప్రతి కుటుంబానికి సన్నబియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు.

## 33వ డివిజన్ బిఆర్ఎస్ అభ్యర్థి స్వాతి జనార్దన్ గౌడ్ ఇంటింటి ప్రచారం



**నల్గొండ ప్రభాత సూర్య :** ఈనెల 11 జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా 33వ డివిజన్ బిఆర్ఎస్ ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో నల్గొండ ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. ప్రజా సేవకుడిగా కష్ట సుఖాలలో డివిజన్ ప్రజలతో పాలుపంచుకున్నానని, గెలిచిన తర్వాత మరుక్షణమే వీధి దీపాలు, త్రాగునీరు సౌకర్యం, విద్యుత్ పారిశుద్ధ నిర్వహణకు ప్రాధాన్యత ఇప్పించడం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తానని. పక్క ప్రణాళికతో, ప్రజల సూచనలు, సలహాలతో భవిష్యత్తులో మరెన్నో సామాజిక కార్యక్రమాలు చేపడతానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుంది ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు, వంద రోజులలో ఆరు గ్యారెంటీ స్కీములు ఎక్కడ తులం బంగారం, రైతులకు యూరియా, మహిళలకు 2500 రూపాయల చేయూత, విద్యార్థులకు స్కూటీల పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్లు అడగాలని కాంగ్రెస్ అంటేనే అవినీతి, అక్రమాలని తెలిపారు. డివిజన్ ప్రజలు కారు గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించగలరని మనవి. ఈ కార్యక్రమంలో పర్వీజ్, ఫయాజ్, అసిఫ్, హజార్, అమీర్, అన్సారీ, తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికల్లో యువతదే కీలకపాత్ర

ప్రచారంలో దూసుకుపోతున్న 23 వ వార్డు.. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీకర్ గౌడ్



**వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి:** ప్రజాసేవపై తపన.. పదవి ఉంటే లభించే క్రేజ్ను దృష్టిలో పెట్టుకొని యువత రాజకీయాల వైపు ఆసక్తి చూపుతున్నారు. పురపాలక ఎన్నికల్లో ఈసారి యువకుడు పోటీ పడుతుండడంతో వనపర్తి 23 వ వార్డుమున్సిపాలిటీల్లో ఓటర్లలో చర్చ మొదలైంది. పట్టణ అభివృద్ధి చేయాలనే ఆలోచనకు అనుగుణంగా యువత రాజకీయ అరంగేట్రం చేశారు. బిఆర్ఎస్ పార్టీ నుండి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రాజకీయాలలో యువతను ప్రోత్సహించాలని 23వార్డులో శ్రీకర్ గౌడ్ కు టికెట్ కేటాయించడం జరిగింది మాజీ మున్సిపల్ చైర్మన్ పలుస.రమేష్ గౌడ్ నిస్వార్థ,నీతి,నిజాయితీ, మచ్చలేని నాయకులుగా పేరు తెచ్చుకున్నారు ఆయన కుమారుడు కూడా రాజకీయాల పట్ల ఆసక్తి కలిగి ఎన్నో ఏండ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు 23వార్డు అభివృద్ధి చెందాలంటే తండ్రి పలుస రమేష్ గౌడ్ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆశీర్వాదం ఉన్న శ్రీకర్ గౌడ్ ను గెలిపించాలని వార్డ్ యువత గెలిపించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వార్డులో ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ ప్రచారంలో భాగంగా శుక్రవారం యువ నాయకుడు శ్రీకర్ ఓటర్లను కలుస్తూ కారు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. రాబోయే రోజుల్లో మళ్లీ కేసీఆర్ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నాయకత్వంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమములో పలుస. రమేష్ గౌడ్,రవీందర్ రెడ్డి,యుగంధర్ రెడ్డి రామచంద్రరెడ్డి,ఎంట్ల.శ్రీను,పెంటయ్య,జయరాములు,అనిపాటి.రాము తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

9 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఏర్పుల పరమేష్



**చిట్యాల, ఫిబ్రవరి 06(ప్రభాత సూర్య)::** చిట్యాల మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఆయా పార్టీలు తమదైన శైలిలో ప్రచారం చేస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు మొదలుపెట్టారు. మున్సిపాలిటీ పరిధిలోని 9 వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏర్పుల పరమేష్ గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను గడపగడపకు వెళ్లి వివరిస్తున్నారు. 9 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపిస్తే చిట్యాల మున్సిపాలిటీ మరింత అభివృద్ధి దిశగా దూసుకుపోతుందని ఏర్పుల పరమేష్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు.

## మైనార్టీల సంక్షేమానికి పాటుపడే బిఆర్ఎస్ మిత్రపక్ష అభ్యర్థులను గెలిపించాలి

**మిర్యాలగూడ ఫిబ్రవరి 6:-( ప్రభాత సూర్య) :** పట్టణ అభివృద్ధి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో మిత్రపక్షాల అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని బిఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్దార్థ ముస్లింలకు పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రార్థనల అనంతరం పట్టణంలోని పలు ప్రధాన మసీదుల వద్దకు వెళ్లిన ఆయన, అక్కడి ముస్లిం పెద్దలను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఫిబ్రవరి 11న జరగబోయే ఎన్నికల్లో మిత్రపక్షాల అభ్యర్థుల గుర్తుపై ఓటు వేసి, భారీ మెజారిటీతో గెలిపించి, పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, గంగా-జమునా తెహజీబ్ సంస్కృతిని కాపాడుకుంటూ, అందరం కలిసికట్టుగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమని సిద్దార్థ పేర్కొన్నారు. మైనారిటీల సంక్షేమానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ పెద్దపీట వేస్తుందని, గతంలో చేపట్టిన సంక్షేమ పథకాలే ఇందుకు నిదర్శనమని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.



## మీడియా ద్వారా అంజాగౌడ్ చేసే ఆరోపణలు నిరాధారం



చెన్న గౌడ్ బోరు పట్ల సొసైటీ సభ్యులు

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 06 :** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని బోరుపట్ల గ్రామ కల్లుగీత కార్మిక సంఘం సొసైటీ లో ఆంజనేయులు గౌడ్ అనే వ్యక్తి తన స్వలాభం కోసం సొసైటీ కల్లు దుకాణం నడపకుండా సొంతగా కల్లు డిపో ఏర్పాటు చేసి అక్రమంగా కలుదుకాని నడుపుతూ గత ఆరు నెలలుగా సొసైటీ సభ్యులను ఇబ్బందుల పాలు గురి చేస్తున్నారని సొసైటీ సభ్యులు చెన్న గౌడ్ తెలిపారు. అయితే గత వారం రోజుల క్రితం అంజా గౌడ్ కల్లు డిపోను ఎక్సైజ్ పోలీసులు సీజ్ చేయగా కల్లుగీత కార్మిక సంఘం సొసైటీ సభ్యుల పైన ఆరోపణలు చేస్తూ ఇబ్బందులు గురిచేస్తున్నారని తెలిపారు. ప్రమీల అనే మహిళ గత మూడు రోజుల క్రితం అనారోగ్యానికి గురికాగా ఆమెను కల్లుగీత కార్మిక సంఘం సభ్యులు ఇబ్బందుల గురి చేయడం వలనే అనారోగ్యానికి గురైందని పత్రిక ప్రకటన ద్వారా అంజాగౌడ్ తప్పుడు ప్రకటనలు చేస్తూ కల్లుగీత కార్మిక సంఘాన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు ఆరోపించారు. ప్రమీలకు గత కొన్ని సంవత్సరాలుగా ఆరోగ్యం బాగాలేక ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆమె బెడ్డు పైన ఉన్న ఫోటోలను పత్రిక విలేకరులకు పంపి వార్తలు రాయించి మమ్మల్ని సొసైటీ సభ్యులను మానసికంగా వేధిస్తున్నాడని అన్నారు. ఎక్సైజ్ డిపార్ట్మెంట్ పోలీసులు నిజానిజాలు తేల్చి అంజా గౌడ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం సొసైటీ సభ్యులు కోరుతున్నారు.

# ఘనంగా డ్రైవర్స్ దినోత్సవం



**ప్రభాత సూర్య నర్సాపూర్ ఫిబ్రవరి06:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ లో రాష్ట్రయా చలాక్ ఏక్తా మంచ్ కార్మిక చట్టం ప్రకారము ఫిబ్రవరి 06 ను డ్రైవర్స్ దినోత్సవం గా ప్రకటిస్తూ, చట్టపరంగా ఈ డ్రైవర్స్ యూనియన్ కు గుర్తించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.స్వాతంత్రానికి పూర్వం సుభాష్ చంద్రబోస్ వద్ద డ్రైవర్ గా పనిచేసే నిజాముద్దీన్ కు బ్రిటిష్ వారికి సుభాష్ చంద్రబోస్ సైన్యానికి మధ్య జరిగిన పోరాటంలో సుభాష్ చంద్రబోస్ ను బ్రిటిష్ వారి సైన్యం కాల్పులు జరపడంతో ఆ కాల్పులకు సుభాష్ చంద్రబోస్ డ్రైవర్ అడ్డుగా పోవడంతో ఆయనకు మూడు బుల్లెట్లు శరీరంలో ఉండిపోవడంతో ఆయన 117 సంవత్సరాలు బ్రతికి 2017 సంవత్సరంలో మరణించగా ఆయన మరణించిన దినాన్ని డ్రైవర్స్ దినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాబీర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఫిబ్రవరి 6 ను తమ యూనియన్ డ్రైవర్స్ దినంగా జరుపుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహం నుండి రాజీవ్ గాంధీ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించి డ్రైవర్స్ దినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఇకపోతే ఈ దేశంలో కన్నాల్ నిజాముద్దీన్ చనిపోయిన రోజును డ్రైవర్స్ దినంగా అధికారికంగా క్యాలెండర్లో ప్రకటించాలని చలాక్ ఏక్తామంచ్ యూనియన్ డిమాండ్ చేస్తున్నారు. అలాగే డ్రైవర్స్ యూనియన్ గుర్తింపు కావాలని వారు కోరారు. ఎవరైనా డ్రైవర్ ఆన్ డ్యూటీ లో చనిపోతే వారి కుటుంబాన్ని ఆదుకోవడానికి పెన్షన్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. అందుకే దేశంలో ఉన్న డ్రైవర్లు అందరూ తమ యూనియన్ లో చేరి డ్రైవర్ల సమస్యలపై పోరాటం చేయడానికి ముందుకు రావాలని ఆయన కోరారు.

# కాంగ్రెస్ వ్యాఖ్యలను ఖండించిన అంతిరెడ్డి




**పటాన్చెరు ఫిబ్రవరి 6 ప్రభాత సూర్య:** మండలం లోని మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీలో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు చేసిన వ్యాఖ్యలను మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అంతిరెడ్డి ఖండించారు. అభివృద్ధిలో భాగంగా వీకర్ సెక్షన్ కాలనీలో సుమారు 553 కుటుంబాలు నివసిస్తున్న ప్రాంతాన్ని అభివృద్ధి చేసింది టిఆర్ఎస్ హయాంలోనేనని అదే రోడ్లపై నిలబడి మాపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని ఒక తండ్రి వయసున్న వ్యక్తిని వ్యక్తిగతంగా దూషణలకు దిగడం వారికి వారి ఓటమి పట్ల ఉన్న భయమే ఆ విధంగా చేయిస్తుందని అన్నారు. కూలగొట్టడం పడగొట్టడం కాంగ్రెసు సంస్కృతి అని అభివృద్ధిలో భాగంగానే స్వరాష్ట్రాన్ని సంపాదించుకున్నామని అభివృద్ధి ధ్యేయంగా నేడు ఇంద్రేశం మున్సిపాలిటీని గ్రామంగా ఉన్నప్పుడు బిఆర్ఎస్ హయాంలోనే మౌలిక సదుపాయాల ఏర్పాటులో ప్రథమ పాత్ర పోషించామని అన్నారు...

# హెల్ప్ డెస్క్‌ను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

## హెల్ప్ డెస్క్ ఫోన్ నంబర్ : 81253 52721



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 06:** జిల్లాలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించేందుకు, సందేహాలను నివృత్తి చేయడానికి సంగారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు.మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు, అభ్యంతరాలు, సమాచారం కోసం ప్రజలు హెల్ప్ డెస్క్ ఫోన్ నంబర్ 81253 52721 కు కాల్ చేసి తమ సమస్యలను తెలియజేయవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ హెల్ప్ డెస్క్ మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రభుత్వ సెలవు రోజులు సహా 24 గంటలు, మూడు షిఫ్టులలో సిబ్బంది విధులు నిర్వహిస్తూ నిరంతరంగా పనిచేస్తుందని తెలిపారు.హెల్ప్ డెస్క్‌కు అందే ప్రతి ఫిర్యాదును వెంటనే నమోదు చేసి, పరిశీలన అనంతరం ఎన్నికల నిబంధనలు, మార్గదర్శకాల మేరకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసి తక్షణ చర్యలు తీసుకునేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ప్రజలుఈ హెల్ప్ డెస్క్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సూచించారు.

# కాంగ్రెస్ పార్టీ అంటేనే అవినీతి,కుంభకోణాల పార్టీ





## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు

**ప్రభాత సూర్య నర్సాపూర్ ఫిబ్రవరి06:** కాంగ్రెస్ పార్టీ అంటేనే కుంభకోణాలు,అవినీతి పార్టీ అని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు.మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపాలిటీ లో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రచార సభలో బీజేపీ రాష్ట్రఅధ్యక్షుడు రామచందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే కుంభకోణాలు,అవినీతి పార్టీ అని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మున్సిపాలిటీలో అత్యధికంగా పన్నులు వసూలు చేస్తున్నారని ఆయన విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి నిధులు ఇవ్వడంలేదంటూ తెలంగాణ ప్రజలను ముఖ్యమంత్రి తప్పు దోవ పట్టిస్తున్నాడన్నారు.కానీ మన రాష్ట్రంలో జాతీయ రహదారులు,వందే భారత్ రైళ్లు, సీసీ రోడ్లు, అర్హులైన ప్రతి ఒక్కొకరికి 6 కిలోల రేషన్ బియ్యం,ఆయుష్ మాన్ భారత్ ,ప్రధాన మంత్రి సడక్ యోజన లాంటి ఎన్నో పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేసిందన్నారు.కేంద్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం బదులాం చేయడం బాధాకరమని ఆయన అన్నారు.ఆరు గ్యారంటీల పేరిట 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 26 నెలలు గడిచినా ప్రజలకు చేసిందేమీ లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న మంత్రులంతా అవినీతి మయంగా మారిపోయారని ,40% కమిషన్ కు పనిచేస్తున్నారని ఆయన ఎద్దేవ చేశారు.జూబ్లీహిల్స్ లో మందిరాన్ని కూల్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కల్లబొల్లి నీతులు చెప్పడం మానుకోవాలని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం కమిషన్ కోసం మాత్రమే పనిచేస్తుందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు,బీజేపీ జిల్లా అధ్యక్షుడు మల్లేశం గౌడ్,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీయాదవ్, బుచెష్ యాదవ్,రమేష్ యాదవ్,రమేష్ గౌడ్,ఆంజనేయులు గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# గీతం స్కాలర్ జి.రాంబాబుకు పీహెచ్.డీ

**పటాన్చెరు ఫిబ్రవరి 6 ప్రభాత సూర్య:**మండలం లోని ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థి రాంబాబు గుగులోతును డాక్టరేట్ వరించింది. 'సంభావ్య క్యాన్సర్ నిరోధక, సూక్ష్మజీవుల నిరోధక కారకాలుగా అజాహెటెరోసైకిల్ కలిగిన ఫార్మకోఫోర్ల రూపకల్పన, సంశ్లేషణ'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ అధ్యయనం ట్యూబులిన్ పై కోల్చిసిన్-బైండింగ్ సైట్ ను నిరోధించే నూతన మైక్రోట్యూబ్యూల్-టార్గెటింగ్ ఏజెంట్ల రూపకల్పన, సంశ్లేషణపై దృష్టి పెట్టినట్టు తెలియజేశారు. ఇది ఇప్పటికే ఉన్న క్యాన్సర్ వ్యతిరేక చికిత్సలతో సంబంధం ఉన్న ఔషధ నిరోధకత, విషాన్ని అధిగమించడానికి ఒక ఆశాజనక వ్యూహంగా పేర్కొన్నారు. ఈ అధ్యయనంలో సహజ ఫార్మకోఫోర్లచే ప్రేరణ పొందిన వినూత్నమైన పైరోలిడినిల్ బైంజైలమైన్ ఉత్పన్నాల అభివృద్ధి, జీవసంబంధమైన మూల్యాంకనం ఉంటుందని, ఇవి క్యాన్సర్ వ్యతిరేక సామర్థ్యాన్ని, ఔషధ పనితీరును పెంచే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయన్నారు. క్యాన్సర్ చికిత్స కోసం కొత్త సీస అణువుల ఆవిష్కరణకు ఈ పరిశోధన గణనీయంగా దోహదపడుతుందని భావిస్తున్నట్టు తెలిపారు. డాక్టర్ రాంబాబు సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# గట్టు మల్లమ్మ కుటుంబ సభ్యుల కు ఆర్థిక సాయం

**నల్గొండ ప్రభాకర్ సూర్య :** రామన్నపేట మండలం పల్లివాడ గ్రామంలో ఇటీవల కాలంలో మరణించిన గట్టు మల్లమ్మ కుటుంబ సభ్యులకు సీపీఎం గ్రామ శాఖ తరుపున చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం నిత్యవసర వస్తువులు 50 కేజీ ల బియ్యం, నూనె, అలాగే 1000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ శాఖ కార్యదర్శి , ఉపసర్పంచ్ పావిరాల మత్స్యగిరి, మాజీ వార్డు మెంబర్ బైకాని నరసింహ, మాజీ వార్డు సభ్యులు గట్టు నరసింహ, ప్రస్తుత వార్డు మెంబర్ గట్టు ఉపేందర్, శాఖ సభ్యులు జనపాల రాములు, మేకల నరసింహ,మేడి మహేష్, మరియు గట్టు మల్లమ్మ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.




# మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గ స్థాయి సీఎం కప్ ముగింపు

**మిర్యాలగూడ , ఫిబ్రవరి 6:- (ప్రభాత సూర్య) :** మిర్యాలగూడ నియోజకవర్గస్థాయి సీఎం కప్ 2025-26 క్రీడలు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం, ఎన్ఎస్పి రాజీవ్ స్టేడియంలో ముగిసాయి. మాడుగులపల్లి, వేములపల్లి, అడవిదేవులపల్లి, దామరచర్ల, మిర్యాలగూడ మండలాల, మున్సిపాలిటీ విద్యార్థులు యువకులతో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్, బాక్సింగ్, జూడో, అథ్లెటిక్స్ నిర్వహించి ఈనెల 9 నుండి నల్లగొండ జిల్లాలో జరిగే సీఎం కప్ పోటీలకు ఎంపిక చేసి నియోజకవర్గం నుండి పంపనున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ కబడ్డీ బాలుర విభాగంలో మిర్యాలగూడ రూరల్ జట్టు ప్రథమ స్థానం, ద్వితీయ స్థానం దామరచర్ల జట్టు కైవసం చేసుకున్నారు. వాలీబాల్ విభాగంలో బాలుర ప్రథమ స్థానం దామరచర్ల, ద్వితీయ స్థానం వేములపల్లి, బాలికల విభాగంలో వేములపల్లి ప్రథమ స్థానం, దామరచర్ల ద్వితీయ స్థానం పొందారు. ఖోఖో బాలుర విభాగంలో దామరచర్ల ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి అడవిదేవులపల్లి, బాలికల విభాగంలో



మిర్యాలగూడ రూరల్ ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి మిర్యాలగూడ అర్బన్ జట్లు గెలుచుకున్నారు. అథ్లెటిక్స్ పోటీలలో 100 మీటర్ల పరుగు పందెం బాలికల విభాగంలో నిక్షిత, బాలుర విభాగంలో ముదసర్, ఆర్ శ్రీరామ్ మొదటి బహుమతులు గెలుచుకున్నారు. జిల్లా యువజన క్రీడా అధికారి అక్బర్ అలీ, కోచర్స్ రామకృష్ణ, రవిందర్, శ్రీధర్, పి డి ,పీఈటీలు ఆటల పోటీలు నిర్వహించారు. ఎంపిడిఓ శేషగిరిశర్మ, మండల విద్యాధికారి ధర్మణాయక్, తహసీల్దార్ పి.శ్రీనివాస్, ఎంపీఓ మాతంగి రమేష్, ఆర్ఐ రామకృష్ణ పాల్గొన్నారు.



# ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా 33 వ డివిజన్ షహనాజ్ బేగం అజర్

**నల్గొండ ప్రభాత సూర్య :** ఈనెల 11న జరిగే కార్పొరేషన్ ఎన్నికలలో భాగంగా శ్రీమతి షహనాజ్ బేగం అజర్ 33 వ డివిజన్ కార్పొరేటర్ స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచి ఇంటింటికి ప్రచారం ఓట్లను అడిగి కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని కోరారు. మేము కరోనా కాలంలో కులాల మతాల అతీతంగా సేవలు చేశామని తెలిపారు. మీ అందరి ఆశీర్వాదాలు ఉంటాయని ఆశిస్తున్నాము.



## 4వ డివిజన్ బిఆర్ఎస్ అభ్యర్థి రత్నగిరి తారకమ్మ శ్రీనివాస్ ఇంటింటీ ప్రచారం

**నల్గొండ ప్రభాత సూర్య :** ఈనెల 11 జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా 4వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తారకమ్మ శ్రీనివాస్ ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో నల్గొండ ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. ప్రజా సేవకుడిగా కష్ట సుఖాలలో డివిజన్ ప్రజలతో పాలుపంచుకున్నానని, గెలిచిన తర్వాత మరుక్షణమే వీధి దీపాలు, త్రాగునీరు సౌకర్యం, విద్యుత్ పారిశుద్ధ నిర్వహణకు ప్రాధాన్యత ఇప్పించడం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తానని. పక్క ప్రణాళికతో, ప్రజల సూచనలు, సలహాలతో భవిష్యత్తులో మరెన్నో సామాజిక కార్యక్రమాలు చేపడతానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుంది ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు, వంద రోజులలో ఆరు గ్యారెంటీ స్కీములు ఎక్కడ తులం బంగారం, రైతులకు యూరియా, మహిళలకు 2500 రూపాయల చేయూత, విద్యార్థులకు స్కూటీల పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్లు అడగాలని కాంగ్రెస్ అంటేనే అవినీతి, అక్రమాలని తెలిపారు. డివిజన్ ప్రజలు కారు గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించగలరని మనవి. ఈ కార్యక్రమంలో ఆలిదాసు పెద్దు, జనార్దన్ రావు, సంపత్, అంజయ్య వెంకటేశ్వర్లు, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## 10వ డివిజన్లో బిజెపి అభ్యర్థి నాగం హర్షిత్ రెడ్డి ఇంటింటి ప్రచారం



**నల్గొండ ప్రభాత సూర్య :** ఈనెల 11న జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలో భాగంగా 10 వ డివిజన్ బిజెపి పార్టీ అభ్యర్థి నాగం హర్షిత్ రెడ్డి శుక్రవారం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో నల్గొండ కార్పొరేషన్ కు అధిక నిధులు తెచ్చి అభివృద్ధి, సంక్షేమం చేస్తామని తెలిపారు. ఈ డివిజన్లో అన్ని సమస్యలపై అవగాహన ఉంది అని, గెలిచిన మరుక్షణమే నూతన సీసీ కెమెరాలు ఏర్పాటు, త్రాగునీరు, పారిశుద్ధ్యం నిర్వహణ, యువతి, యువకులకు ఉద్యోగ, ఉపాధి కల్పనలో తోడ్పడుతానని హామీ ఇస్తూ, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని, మహిళలకు, వితంతువులకు, విద్యార్థిని విద్యార్థులకు, మరియు యువతీ యువకులకు అండగా ఉంటానని ఒకసారి ఆశీర్వదించండి తెలిపారు. కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు, కాలనీవాసులు యువతీ, యువకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలకు మల్కాపురం విద్యార్థులు

**చౌటుప్పల్.ఫిబ్రవరి 06. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మండలం, దండు మల్కాపురం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లాస్థాయి పి.ఎం.శ్రీ ఫుట్ బాల్ పోటీలలో పాల్గొని బాలికలు ప్రథమ స్థానం, బాలురు ద్వితీయ స్థానం లో గెలుపొందారని ప్రిన్సిపాల్ తనూజ తెలిపారు.వీరిలో మల్కాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన ఏడుగురు బాలురు,11మంది బాలికలు రాష్ట్ర స్థాయి పోటీలకు సెలెక్ట్ అయినట్లు పేర్కొన్నారు. ఎంపిక అయిన విద్యార్థిని, విద్యార్థులను యాదాద్రి భువనగిరి జిల్లా డీఈవో సత్యనారాయణ, చౌటుప్పల్ మండల విద్యాధికారి గురవారావు, గ్రామ సర్పంచ్ గిరికాటి నిరంజన్ గౌడ్,ఉప సర్పంచ్ నరసింహ ప్రధానోపాధ్యాయులు తనూజ, ఫిజికల్ డైరెక్టర్ భావన, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు. గెలుపొందిన విద్యార్థులకు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనుటకు దాతలు ముందుకు వచ్చి సహాయం చేస్తే విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలో రాణించి జిల్లాకు, మండలానికి,గ్రామానికి మంచి పేరు తీసుకు వస్తారని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.



# అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి

**పిఓ,ఏపీఓలకు శిక్షణ కార్యక్రమం...**
**చౌటుప్పల్ ఆర్డీవో వి. శేఖర్ రెడ్డి, ఎమ్మార్వో వీరబాయి**
**చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి. వెంకట్రామిరెడ్డి**



**చౌటుప్పల్. ఫిబ్రవరి 6. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మున్సిపల్ ఎన్నికలలో అధికారులు బాధ్యతయుతంగా, నిష్పక్షపాతంగా పనిచేయాలని చౌటుప్పల్ ఆర్డీవో వి శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ ఎన్నికలు ప్రిసైడింగ్ అధికారులకు ముమ్మర శిక్షణ తరగతులను జిల్లా ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ జి. వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వీరాబాయి, ఆర్డీవో వి శేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాంరెడ్డి పాల్గొని చౌటుప్పల్ పురపాలక సంఘం రెండో సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల విధులకు హాజరయ్యే ప్రిసైడింగ్ అధికారులు , సహాయ ప్రిసైడింగ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమంను ఉద్దేశించి వారు మాట్లాడుతూ... శిక్షణలో భాగంగా పోలింగ్ రోజున అధికారులు పాటించవలసిన నిబంధనలు, ఓటింగ్ ప్రక్రియ నిర్వహణ, అత్యవసర సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బ్యాలెట్ బాక్స్ సీలింగ్ వంటి అంశాలను క్షుణ్ణంగా వివరించారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, శాంతియుతంగా జరిగేలా ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని , ఎన్నికల వీధుల్లో అలసత్వం వహించి రాదని అధికారులను ఆదేశించారు.మాస్టర్ ట్రైనర్స్ వీ నరేందర్ రెడ్డి,దీ దశరథ లు శిక్షణ ఇచ్చారు. మొత్తం 96 మంది ఎన్నికల అధికారులు మరియు రిటర్నింగ్ అధికారులు,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు ఈ శిక్షణలో పాల్గొన్నారు. శిక్షణలోని ముఖ్యాంశాలు: శిక్షణలో భాగంగా పోలింగ్ రోజున అధికారులు పాటించాల్సిన నిబంధనలు, ఓటింగ్ ప్రక్రియ నిర్వహణ, మరియు అత్యవసర సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపైన ,బ్యాలెట్ బాక్స్ సీలింగ్ మొదలైన విషయాలు క్షుణ్ణంగా వివరించారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, శాంతియుతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మొత్తం 96 మంది ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వి శేఖర్ రెడ్డి, ఎమ్మార్వో వీరాబాయి, మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి, మాస్టర్ ట్రేనర్స్ ఎం నరేందర్ రెడ్డి, బి దశరథ, శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ , మండల విద్యాధికారి ఈ.గురువారావు, మున్సిపల్ ఆర్వో డి.అంజయ్య, సీనియర్ అసిస్టెంట్ రఘుపతి, సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, రేణు కుమార్ పర్యావరణ ఇంజనీర్,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 13వ వార్డు అభివృద్ధి బత్తుల వాణి విప్లవ్ కుమార్ గౌడ్ తోనే సాధ్యం

**కాంగ్రెస్ పార్టీ 13వ వార్డు ఇన్చార్జులు ● వర్కాల కుమార్ గౌడ్, చెవగోని వెంకటేష్ గౌడ్**



**చౌటుప్పల్. ఫిబ్రవరి 06. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 13వ వార్డు అభివృద్ధి బత్తుల వాణి విప్లవ్ కుమార్ గౌడ్ తోనే సాధ్యం అని కాంగ్రెస్ పార్టీ 13వ వార్డు ఇన్చార్జులు వర్కాల కుమార్ గౌడ్,చెవగోని వెంకటేష్ గౌడ్ లు అన్నారు. వార్డు అభివృద్ధి కోసం చేయి గుర్తుకు ఓటు వేసి బత్తుల వాణి విప్లవ కుమార్ గౌడ్ భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. శుక్రవారం 13వ వార్డులో గడపగడపకు తిరుగుతూ చేతి గుర్తుపై ఓటు వేసి బత్తుల వాణి విప్లవ్ కుమార్ గౌడ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేసిన ఘనత కాంగ్రెస్కే దక్కుతుందన్నారు. పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థి బత్తుల వాణి విప్లవ కుమార్ గౌడ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించడంతో వార్డు సమగ్రాభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలకు సహకారం అందుతుందన్నారు.పేద కుటుంబాలకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఇప్పటికే 13వ వార్డులో సొంతింటి కల సహకారం అందుతుందని గుర్తు చేశారు. అభివృద్ధి కొనసాగాలంటే 13వ వార్డులో వార్డు ప్రజలు కాంగ్రెస్కు పట్టం కట్టాలన్నారు. అభివృద్ధే ధ్యేయంగా ప్రజా సేవే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్న బత్తుల వాణి విప్లవ కుమార్ గౌడ్ ని ఆశీర్వదించాలని ఓటర్లకు తెలియజేశారు.కౌన్సిలర్ గా వారిని గెలిపిస్తే ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో అధిక నిధులు తీసుకువచ్చి వార్డును ఆదర్శంగా దిద్దుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ వార్డులో ప్రచారం నిర్వహించిన వారు ఈనెల 11న జరగనున్న ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి బత్తుల వాణి విప్లవ కుమార్ గౌడ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తూర్పునూరు బాబుగౌడ్, మార్గం నరసింహ, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు మస్తాన్ బాబు,కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.



## రామేశ్వరంబండలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం జోరు

**కాంగ్రెస్తోనే అభివృద్ధి సాధ్యం :కాట సుధాశ్రీనివాస్**



**పటాన్చెరు ఫిబ్రవరి 6 ప్రభాత సూర్య:** మండలంలోని మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని రామేశ్వరంబండలో కాంగ్రెస్ పార్టీ తరఫున విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 6వ వార్డు అభ్యర్థి నాగరాజు, 7వ వార్డు అభ్యర్థి రఘు, 8వ వార్డు అభ్యర్థి మల్లేశం, 9వ వార్డు అభ్యర్థి స్వామి గార్లకు మద్దతుగా సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మున్సిపాలిటీలో సమగ్ర అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ప్రజలు హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.



## నియోజకవర్గం స్థాయి సీఎం కప్ రెండో ఎడిషన్లో పుట్టపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రభంజనం

**సంస్థాన్ నారాయణపూర్ ఫిబ్రవరి 06( ప్రభాత సూర్య):** గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సీఎం కప్ రెండో ఎడిషన్లో భాగంగా మునుగోడు నియోజకవర్గ స్థాయి క్రీడోత్సవాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మునుగోడు మైదానంలో రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ పోటీల్లో ఆరు మండలాలు - నారాయణపూర్, చౌటుప్పల్, మునుగోడు, మర్రిగూడెం, చండూరు, నాంపల్లి వివిధ క్రీడాంశాల్లో పోటీపడగా ఖోఖో మహిళ విభాగంలో నారాయణపూర్ మండలం పుట్టపాక విద్యార్థినులు మొదటి బహుమతి గెలుపొందారు,కబడ్డీ పురుషుల విభాగంలో రెండవ బహుమతి గెలుపొందారని పుట్టపాక ఫిజికల్ డైరెక్టర్, కే సునీత తెలిపారు,విద్యార్థినీ విద్యార్థులకు పుట్టపాక ప్రధానోపాధ్యాయులు ఎస్ హనుమంతు, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.



### ఆశీర్వదించి గెలిపించండి

# అభివృద్ధి చేసి చూపిస్తా

## 18వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గూగులోతు అరుణ శంకర్

**చౌటుప్పల్.ఫిబ్రవరి 06. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 18 వ వార్డు అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గూగులోతు అరుణ శంకర్ అన్నారు. శుక్రవారం 18వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గడపగడపకు ప్రచారం నిర్వహించారు.వార్డు అభివృద్ధి కోసం చేయి గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా గూగులోతు అరుణ శంకర్ మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. పార్టీ తరఫున పోటీ చేస్తున్న తనని అత్యధిక మెజార్టీతో గెలిపించినట్లయితే వార్డు సమగ్రాభివృద్ధికి, అన్ని వర్గాల ప్రజలకు సహకారం అందుతుందన్నారు.పేద కుటుంబాలకు అండగా ఉంటూ, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో 18 వ వార్డులోని అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.18 వవార్డులో సమగ్ర అభివృద్ధి కొనసాగాలంటే వార్డు ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టాలన్నారు. అభివృద్ధే ధ్యేయంగా ప్రజా సేవే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్న తనని ఆశీర్వదించాలని ఓటర్లకు తెలియజేశా రు.కౌన్సిలర్ గా గెలిపిస్తే ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో అధిక నిధులు తీసుకువచ్చి వార్డును ఆదర్శంగా వార్డుగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ వార్డులో ప్రచారం నిర్వహించిన వారు ఈనెల 11న జరగనున్న ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, యువకులు,అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## 2వ వార్డు అభివృద్ధి సుర్వి మంజుల నరసింహ గౌడ్ తోనే సాధ్యం



**చౌటుప్పల్.ఫిబ్రవరి 06. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 2వ వార్డు అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని సుర్వి మంజుల నరసింహ గౌడ్ అన్నారు. శుక్రవారం రెండో వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గడపగడపకు ప్రచారం నిర్వహించారు.వార్డు అభివృద్ధి కోసం చేయి గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా సుర్వి మంజుల నరసింహ గౌడ్ మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. పార్టీ తరఫున పోటీ చేస్తున్న తనని అత్యధిక మెజార్టీతో గెలిపించినట్లయితే వార్డు సమగ్రాభివృద్ధికి, అన్ని వర్గాల ప్రజలకు సహకారం అందుతుందన్నారు.పేద కుటుంబాలకు అండగా ఉంటూ, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో వార్డులోని అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు . రెండో వార్డులో సమగ్ర అభివృద్ధి కొనసాగాలంటే వార్డు ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టాలన్నారు. అభివృద్ధే ధ్యేయంగా ప్రజా సేవే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్న తనని ఆశీర్వదించాలని ఓటర్లకు తెలియజేశారు. కౌన్సిలర్ గా గెలిపిస్తే ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో అధిక నిధులు తీసుకువచ్చి వార్డును ఆదర్శంగా వార్డుగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ వార్డులో ప్రచారం నిర్వహించిన వారు ఈనెల 11న జరగనున్న ఎన్నికల్లో చేయి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

# అండర్ 19 ప్రపంచకప్ చాంపియన్ భారత్



కుర్రాళ్లు అదరగొట్టారు. చిచ్చరపిడుగులు చిరుతపులుల్లా విజృంభించారు. ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడి అండర్ 19 ప్రపంచకప్‌లోనే అత్యధిక స్కోర్ సాధించి రికార్డులు బద్దలు కొట్టారు. వైభవ్ సూర్యవంశీ తుఫాన్ ఇన్నింగ్స్ ఆడడంతో భారత జట్టు ఆరోసారి అండర్ 19 ప్రపంచకప్‌ను కైవసం చేసుకుంది. ఇంగ్లాండ్‌పై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన కుర్రోళ్లు మరోసారి చాంపియన్లు నిలిచారు. ఇంగ్లండ్ పై భారత్ 100 పరుగుల భారీ తేడాతో తిరుగులేని విజయం సొంతం చేసుకుంది. అండర్-19 ప్రపంచకప్ 2026కు భారతదేశం ఆతిథ్యం ఇవ్వగా.. ఆతిథ్య జట్టు భారత్ విజయం సాధించింది. హరారే వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఇంగ్లండ్‌తో భారత జట్టు తలపడింది. టాస్ గెలిచిన టీమిండియా బ్యాటింగ్‌కు తొలుత దిగింది. భారత బ్యాటర్లు జూలు విదిల్చి ఆడారు. భారత యువ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 411 పరుగుల భారీ స్కోర్ నమోదు చేసింది. ఓపెనర్ ఆరోన్ జార్జ్ 9 పరుగులకే ఔటవగా మరో ఓపెనర్‌గా దిగిన వైభవ్ సూర్యవంశీ బ్యాట్‌తో విధ్వంసం సృష్టించాడు. కొడితే ఫోర్.. కొడితే సిక్స్ అన్నట్టు ఆడేసి 80 బంతుల్లో 175 పరుగులు మెరుపు వేగంతో చేశాడు. అత్యంత వేగంగా సెంచరీ చేసిన క్రికెటర్‌గా సూర్యవంశీ పలు రికార్డులు బద్దలు కొట్టాడు. మాత్రే 53 పరుగులు చేసి రాణించగా.. అభిజ్ఞాన్ కుండు (40), కనిష్క్ చౌహాన్ (37) పర్వాలేదనిపించారు. సూర్యవంశీని కట్టడి చేయలేకపోవడమే కాకుండా భారత జట్టు స్కోర్‌ను నియంత్రించడంలో ఇంగ్లండ్ బౌలర్లు ఘోరంగా విఫలమయ్యారు. జేమ్స్ మింటో మూడు వికెట్లు తీయగా.. సెబాస్టియన్ మోర్గాన్, అలెక్స్ గ్రీన్ తలా రెండు వికెట్లు తీశారు. కళ్ల ముందు భారీ లక్ష్యం కనిపిస్తున్నా.. విజయం అసాధ్యమని కనిపిస్తున్నా ఇంగ్లాండ్ బ్యాటర్లు కష్టపడ్డారు. ట్రోఫీ ఆశలు గల్లంతయినా కూడా పరువు కోసం బ్యాటర్లు పోరాడారు. ఎంత పోరాడినా కూడా వారి పోరాటం ఓటమి అంతరం తగ్గించడానికి తప్ప ఇంకేది కాదని వారికి కూడా తెలుసు. చివరకు అతి కష్టంగా 290 వరకు చేసి ఆలౌటైంది. భారీ లక్ష్యాన్ని ఛేధించడానికి ఓపెనర్లుగా జోసెఫ్ మోరిస్ దిగి 17 పరుగులకు ఔటవగా.. బెన్ డాకిన్స్ మాత్రం 66 పరుగులతో గొప్పగా ఆరంభించాడు. బెన్ మేస్ 45 స్కోర్‌తో రాణించగా.. కెప్టెన్ థామస్ రే 31 పరుగులతో పర్వాలేదనిపించాడు. అనంతరం వచ్చిన కాలెబ్ మాథ్యూ ఫాల్కనర్ జట్టు విజయం కోసం తీవ్రంగా శ్రమించాడు. 67 బంతుల్లో 115 పరుగులతో సంచలన ఇన్నింగ్స్ ఆడాడు. సూర్యవంశీ స్ఫూర్తితో బ్యాట్‌తో దుమ్మురేపాడు. రాల్ఫీ ఆల్బర్ట్ డకౌట్ కాగా.. ఫర్హాన్ అహ్మద్ ఒక్క పరుగుతో వెనుదిరిగాడు. ఆఖరులో జేమ్స్ మింటో విలువైన 28 పరుగులు జోడించాడు. బ్యాటర్లు భారీ స్కోర్ చేసినా దానికి కాపాడడంలో భారత బౌలర్లు తడబడ్డారు. రికార్డు స్కోర్‌ను రికార్డు తేడాతో ఓడించాలని లక్ష్యం విధించుకోగా బౌలర్ల వైఫల్యంతో ప్రత్యర్థి జట్టు గొప్పగా ఆడింది. పకడ్బందీగా బౌలింగ్ వేసినా కూడా వికెట్లు లక్ష్యంగా బౌలర్లు వేయకపోవడంతో భారీ విజయం లభించలేదు. అంబ్రిష్, దీపేశ్ దేవేంద్రన్ రెండేసి వికెట్లు తీయగా.. ఖిలాన్ పటేల్, కనిష్క్ చౌహన్, ఆయుష్ మాత్రే ఒక్కో వికెట్ తీశారు.హరారే స్పోర్ట్స్ క్లబ్ మైదానంలో వైభవ్ సిక్సర్ల వర్షం కురిపించడంతో స్టేడియం చిన్నబోయింది. 14 ఏళ్ల సూర్యవంశీ బ్యాటింగ్ చూసి ప్రత్యర్ది బౌలర్లు గజగజ వణికిపోయారు. 15 ఫోర్లు, 15 సిక్సర్లతో దంచుతుండడంతో అందరూ డబుల్ సెంచరీ చేస్తాడని భావించారు. అయితే ఒక షాట్ ఆడబోయి ప్రత్యర్థి ఫీల్డర్లకు బంతి చిక్కడంతో సూర్యవంశీ ఔటయ్యాడు. ఆ క్యాచ్ మిస్సయ్యింటే మాత్రం అండర్ 19 ప్రపంచకప్‌లోనే సూర్యవంశీ తన పేరును సువర్ణ అక్షరాలతో లిఖించుకునేవాడు. అండర్-19 ప్రపంచకప్ ఫైనల్ చరిత్రలోనే భారత జట్టు అరుదైన రికార్డును నమోదు చేసింది. అండర్ 19 ప్రపంచకప్‌లో అత్యధిక స్కోర్ సాధించిన జట్టుగా టీమిండియా నిలిచింది.



## శివ స్వాములకు అన్నదానం



**పెబ్బేరు ఫిబ్రవరి 6 ప్రభాత సూర్య :** పెబ్బేరు మున్సిపాలిటీలో శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో. జర్నలిస్ట్ సూర్యవంశం పరుశరాముడు ధర్మపత్ని జయమ్మ. రామలింగేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం వందమంది శివ స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు గురు స్వాములు దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు. వెంకటేష్. నరసింహ. మన్యం. మైసూరు. తరుణ్. శివ స్వాములు. భక్తులు పాల్గొన్నారు

## వాట్సాప్ మీ సేవకు ఆదరణ

### 3.25 లక్షల మందికి డిజిటల్ పౌర సేవలు

హైదరాబాద్,ఫిబ్రవరి6: తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన వాట్సాప్ మీ సేవ విధానానికి అత్యధిక ప్రజాదరణ లభించిందని సర్కార్ శుక్రవారం వెల్లడించింది. దీంతో ఇప్పటివరకూ 3.25 లక్షల మందికి డిజిటల్ పౌర సేవలు అందినట్లు వివరించింది. ఈ వాట్సాప్‌లో 4.5 లక్షల మంది నమోదు చేసుకోగా.. 3.25 లక్షల మంది ఈ సేవలు పొందినట్లు గణాంకాలతో సహా విశదీకరించింది. కాగా, 24 గంటలపాటు 8096958096 వాట్సాప్ నంబర్ ద్వారా సేవలు అందిస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. పది కంటే ఎక్కువ శాఖలకు చెందిన 581 రకాల సేవలను ఈ వాట్సాప్ నెంబర్ ద్వారా అందుబాటులో తీసుకువచ్చింది. క్యాస్ట్, ఆదాయం, బర్త్, డెత్ సర్టిఫికెట్ల కోసం ఈ వాట్సాప్ నెంబర్‌ను అత్యధికంగా వినియోగించినట్లు గుర్తించింది. మీ సేవా స్టేటస్, సర్టిఫికేట్ డౌన్‌లోడ్ అన్నీ వాట్సాప్‌లోనే పొందవచ్చని ప్రభుత్వం స్పష్టం చేసింది. పదే పదే మీ సేవా కేంద్రాలకు వెళ్లే అవసరం లేకుండా వాట్సాప్ ద్వారా ఈ సేవలు అందిస్తోందని వివరించింది. 2025 నవంబర్ 18వ తేదీన ఈ సేవలను తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు ప్రారంభించారు. డిజిటల్ అవగాహన లేని వారికీ సులభంగా ఈ సేవలు అందిస్తోంది. అలాగే ఈ వాట్సాప్ మీ సేవ ద్వారా 31 దేవాలయ సేవలు అందుబాటులోకి వచ్చాయి. దేవుని దర్శనం, వసతితోపాటు సేవలన్నీ ఈ వాట్సాప్‌లోనే బుకింగ్ చేసుకునే అవకాశాన్ని ఈ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇక రానున్న రోజుల్లో 108, 101, 102 ఎమ్జ్గం÷న్సీ సేవలను సైతం ఈ వాట్సాప్ నెంబర్‌కు అనుసంధానం చేయనుంది. రాష్ట్రవ్యాప్తంగా 5వేలకు పైగా ఉన్న మీ సేవా కేంద్రాల్లో రోజుకు 80 వేల నుంచి లక్ష మంది వరకూ సేవలు పొందుతున్నారు. 2023 నవంబర్ 1 నుంచి 2026 జనవరి 31వ తేదీ వరకూ 5.98 కోట్ల లావాదేవీలు జరిగాయని తెలిపింది. వాటి విలువ రూ.3,811 కోట్లు ఉందని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది.

## నేడు క్యాబ్ డ్రైవర్ల దేశవ్యాప్త సమ్మె

### కనీస వేతనాల అమలుకు డిమాండ్



న్యూఢిల్లీ,ఫిబ్రవరి6:కనీస ఛార్జీలు, డ్రైవర్ల పని పరిస్థితులపై ఓలా, ఉబర్, ర్యాపిడో డ్రైవర్లు శనివారందేశవ్యాప్త సమ్మెకు దిగనున్నారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్ల యూనియన్‌తో పాటు వివిధ కార్మిక సంఘాల పిలుపుమేరకు ఈ సమ్మె నిర్వహిస్తున్నారు. కనీసం ఆరు గంటల పాటు డ్రైవర్లు ఈ సమ్మెలో పాల్గొంటారని కార్మిక సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. సమ్మె కారణంగా దేశవ్యాప్తంగా క్యాబ్, ఆటో, బైక్ ట్యాక్సీ సేవలకు అంతరాయం ఏర్పడనుంది. సమ్మెలో పాల్గొనే డ్రైవర్ల సంఖ్యను బట్టి ఆయా ప్రాంతాల్లో సేవల్లో సమ్మె తీవ్రత కనిపించనుంది. కనీస ఛార్జీలు, గిగ్ వర్కర్ల పని పరిస్థితులను నిరసిస్తూ ఈ ఆందోళన చేపడుతున్నట్లు తెలంగాణ గిగ్ అండ్ ఎ÷-లాట్‌ఫామ్ వర్కర్ల యూనియన్ పేర్కొంది.క్యాబ్ సేవలను నియంత్రించేందుకు తీసుకొచ్చిన మోటార్ వెహికల్ అగ్రిగేటర్ గైడ్‌లైన్స్, 2025 ఉన్నప్పటికీ ఆయా ఎ÷-లాట్‌ఫామ్స్ మాత్రం ఇష్టానుసారం ఛార్జీలు నిర్ణయిస్తున్నాయని కార్మికసంఘాలు పేర్కొంటున్నాయి. కాబట్టి ప్రభుత్వమే జోక్యం చేసుకుని కనీస ఛార్జీలను నిర్ణయించాలని డిమాండ్ చేస్తున్నాయి. ప్రైవేటు వాహనాలను కమర్షియల్ అవసరాలకు వినియోగించడంపై చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు. డ్రైవర్ల ఆదాయానికి రక్షణ కల్పించడంతో పాటు, పని పరిస్థితుల మెరుగు కోరుతూ ఈ సమ్మె చేపడుతున్నారు. గతేడాది ఫిబ్రవరిలో దేశవ్యాప్తంగా ఫుడ్ డెలివరీ, క్విక్‌కామర్స్ వర్కర్లు సమ్మె చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో కేంద్రం చొరవ తీసుకుని 10 నిమిషాల డెలివరీ హామీని తొలగించాలని ఆయా కంపెనీలకు సూచించింది. దీంతో బ్లింకిట్, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్, జెఎ÷-టో 10 నిమిషాల హామీని తొలగించాయి.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.